శ్రీమద్భగవద్గీత (తెలుగు)
పంచమూర్తులు వెల రూ 4-0-0
(ప్యాకింగు పోస్టేజి రూ 0-8-0)
సంస్కృతమూలము. శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు గారు వ్రాసిన తెలుగు టీకాతాత్పర్యవిశేషార్థ వివరణములు గల 400 పుటల గ్రంథము. గీతాధ్యయనము చేయువారికి మిక్కిలి ఉపయుక్తమైనది.
మేనేజరు, ఆంధ్ర గ్రంథమాల,
7, తంబు చెట్టి వీధి - మద్రాసు.

ఆంధ్రపత్రిక

The Andhra Patrika, Madras. } Regd No M. 1118 Vol 35 No 36 FRIDAY 18th FEBRUARY 1949 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

మదరాసు రేసులు
1949
ఫిబ్రవరి మీటింగు
19-2-1949 శనివారము
కిర్లాంపూడి కప్

ఐక్యరాజ్యసమితితో తెగతెంపులు చేసుకోవడానికి హాలెండ్ జంకు



భారతప్రధానమంత్రి పండిట్ నెహ్రూ ఈనెల 13వ తేదీన కారంపాడ్ గ్రామం సమీపంలో వల్లభనగర్‌కు శంకుస్థాపన చేశారు.

ఇండొనీషియాపై భద్రతామండలి తీర్మానాన్ని అమలుచేయడానికి విముఖత

బీల్ పథకం మధ్యేమార్గంగాఉన్నట్లు డచ్ మంత్రిప్రకటన

హేగ్, ఫిబ్రవరి 16 రిపబ్లిక్ ప్రభుత్వాధికారమునుజోక్జకర్తాలో పునరుద్ధరించవలెనని, యావన్మంది రాజకీయఖైదీలను విడుదల చేయవలెనని, ఇండొనీషియా రిపబ్లికన్లు కోరిన కోర్కెలను, డచ్చి ప్రభుత్వం బహుశః తీర్చలేక పోవచ్చునని, నూతన డచ్చి వలస శాఖామంత్రి వాన్ మెర్సివన్ నేడు డచ్చిశాసన సభలో ప్రకటించెను. ఇండొనీషియన్ ఫెడరలిస్టు రాష్ట్రములతో వ్యవహరించగల అధికారమును, సమితి సామరస్యసంఘమును భద్రతామండలి కల్పించుట చాలా శోచనీయమని ఇది డచ్చి సర్వస్వతంత్ర ప్రతిపత్తిని ఉల్లంఘించుటేనని మెర్సివన్ అనెను

"ఇండొనీషియా విషయమున హాలెండ్ అవలంబించుచున్న విధానము విదేశములలో చాలామందికి అపోహలకు లోనైనది. ఇండొనీషియాఎడ, భద్రతామండలికి, డచ్చిప్రభుత్వమునకు ఒకేమాదిరి లక్ష్యమున్నదని పదేపదే చెప్ప నవసరము లేదు

"తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వములో కలసిపనిచేయుటకు, ఇండొనీషియా రిపబ్లికన్లకు డచ్చిప్రభుత్వం అవకాశమిచ్చినది కాని, యీ అవకాశమును వినియోగించుకొనుటకు రిపబ్లికన్లు యిష్టముగాకున్న సూచన యేమీ కన్పించుటలేదు."

"ఐక్యరాజ్య సమితితో సంబంధమును ఛేదించుకోవలెనని హాలండు కోరుటలేదు. ఇండొనీషియాలో అల్లకల్లోలం సంభవించుటకుగూడా హాలండ్ అభిలషించుట లేదు

"భద్రతామండలితీర్మానమును పూర్తిగా నిరాకరించినట్లయితే, ఐక్యరాజ్యసమితిని పూర్తిగా విచ్ఛిన్నంచేసినట్లే అగును అది ఇండొనీషియాలో సంక్షోభమునకు కారణము కాగలదు"

"తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వ

(2వ పేజీ చూడుడు)

1948లో రు. 1888 కోట్ల కరెన్సీ చలామణి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17 1940 లో 241 కోట్ల 25 లక్షల కరెన్సీ నోట్లు మాత్రమే దేశమున చలామణిలో వున్నవనీ, 1948 డిసెంబరు ఆఖరు వారమున 1888 కోట్ల 20 లక్షల రూపాయలు చలామణిలో వున్నవనీ భారత ఆర్థికమంత్రి డా॥ జాన్ మత్తాయి అధినివేశ శాసనసభలో ముకుంద్ బిహారి భార్గవగారి ప్రశ్నకు సమాధానముగా చెప్పిరి. (యు. ప్రె)

నాన్కింగ్ పడిపోతే తిరిగి రంగంలోకి రావడానికి చాంగ్ ఆలోచన

తానింకా రాజీనామా విప్పలేదనిచైనా ప్రధానమంత్రి సన్‌ఫో ప్రకటన

షాంగ్‌హై, ఫిబ్రవరి 16 కమ్యూనిస్టులు నాంకింగునుగాని, షాంగ్‌హైనుగాని ఆక్రమించుకొనే పక్షములో, జనరలిస్మో చాంగ్‌కైషేక్ ప్రస్తుత అజ్ఞాతవాసంనుంచి బయల్పడి, దక్షిణ చైనాలో ప్రభుత్వసేనలకు నాయకత్వం వహించి నడిపించునని, తానుదృఢముగా విశ్వసించుచున్నాననిచాంగ్‌కైషేక్‌కుమార్డు కర్నల్ చియాంగ్‌వీకూ అనినట్లు షాంగ్‌హై "ఈవినింగ్ పోస్టు" నేడు ప్రకటించినది

ప్రధాని పదవికి తాను రాజీనామా యిచ్చినట్లు వెలువడిన వార్తలు అసత్యములని డా॥ సన్‌ఫో ప్రకటించెను అయినా, డా॥సన్‌ఫో త్వరలోనే పదవీపరిత్యాగం చేయునని షాంగ్‌హై అభిజ్ఞవర్గములవారు భావించుచున్నారు. మంత్రివర్గమును కాంటన్‌కు మార్చవలెనను తన సంకల్పమును ఎవరూ బలపర్చకపోవుటే యిందుకు కారణమట

'కమ్యూనిస్టులకు దాసోహమనుట కల్ల' అను మంత్రివర్గమునకు డా॥ సన్‌ఫో నాయకుడు. మంత్రివర్గము యీరోజు 3 గంటలసేపు సమావేశమైన అనంతరం, తన రాజీనామా వార్తలు అసత్యములని డా॥ సన్‌ఫో ప్రకటించెను.

చైనా రక్షణశాఖా మాజీమంత్రి జనరల్ హోయన్‌చిన్, రెండు మురాలుగా వీలిపోయిన చైనా ప్రభుత్వమునకు నాయకత్వం వహించునని, షాంగ్‌హై వర్గముల వారుఅనుకొనుచున్నారని తత్ఫలం బయలుదేరి రావలసిలసదిగా అధ్యక్షుడు పంపిన కబురు అందుకొని, రెండురోజుల క్రితమే జనరల్ హోయన్‌చిన్ నాన్‌కింగ్‌కు వచ్చెను కాంటన్‌కు తరలిపోయిన మంత్రివర్గములు, వీలైనంతత్వరలో నాన్‌కింగ్‌కు రాగలదని, తాను ఆశించుచున్నట్లు చైనా తాత్కాలిక అధ్యక్షుడు లీసుంగ్‌జెన్ మొన్న సోమవారంనాడు ప్రకటించెను కాని, కాంటన్‌కు తరిగిపోవు విషయమై, తానింకా యేనిర్ణయమునకు రాలేదని, ప్రధాని డా॥ సన్‌ఫో నేడు మంత్రివర్గ సమావేశానంతరము ప్రకటించెను

సంస్థానాధీశుల స్వీయభృతి

సర్దార్‌పటేల్ వివరణ

ఢిల్లీ, ఫిబ్రవరి 17 ఇండియా పార్లమెంటులో నేడు పండిత మకుటబిహారీలాలు భార్గవగారు అడిగిన ప్రశ్నకు సమాధాన మిచ్చుచు సర్దారు పటేల్‌గారిట్లు చెప్పిరి.

సంస్థానాధిపతులకు సొంత ఖర్చులనిమిత్తమై నిర్ణయింపబడు మొత్తములను ఒక స్థిరసూత్రము ననుసరించియే నిర్ణయించవలసియున్నది సంస్థానముయొక్క మొత్తం రాబడిలోని, మొదటి లక్ష రూపాయలకు నూటికి 10 వంతున్ను, తరువాతి 4 లక్షల మీద నూటికి 10 వంతున్ను అటుపైన మిగిలియుండు లక్షలమీద నూటికి రూ 7½ వంతున్ను లెక్కకట్టడమనకు ఏవిధంగా లెక్కకట్టినప్పటికీ రూ 10 లక్షలకు మించి సంస్థానాధిపతి కివ్వబడు సొంత భృతి మొత్తము వుండజాలదు.

ఈ లెక్కపద్ధతి సంస్థానాధిపతులందరి విషయములోను సర్వసాధారణంగా వర్తింపజేయబడుచున్నది కాని, కొందరు సంస్థానాధిపతుల విషయములో యీపద్ధతి వర్తింపజేయబడుటలేదు. మినహాయింపులు కలవు కాని, యీ విశిష్టపద్ధతులు ఆయా సంస్థానాధిపతుల విషయంలో వారి జీవితకాలంవరకు మాత్రమే వర్తింపజేయబడును. వారి అనంతరము వచ్చువారి భృతి విషయమై ఇంకా నిర్ణయమేమియు జరుగలేదు.

గ్వాలియరు మహారాజాగారికి రూ 25 లక్షలు ఇందూరు మహారాజాగారికి రూ 15 లక్షలు సొంత ఖర్చుకు యివ్వబడును. గ్వాలియరు సంస్థానపు రాబడిలో నూటికి 6 వంతు గ్వాలియరు మహారాజాగారికి స్వయ భృతిగా నిర్ణయింపబడెను ఇందూరు సంస్థానం రాబడిలో నూటికి 5 వంతు ఇందూరు మహారాజాగారి స్వీయ భృతిగా నిర్ణయింపబడెను. బిలాస్పూరు సంస్థానాధీపుని స్వీయ భృతి మొత్తమింకను నిర్ణయింపబడలేదు. బరోడా మహారాజాగారికి యిటీవల 23 లక్షలు నిర్ణయింపబడెను సంస్థానాధీపులకు యీ మొత్తములను నిర్ణయించుటలో ఆయా సంస్థానములలోని ప్రజాప్రతినిధులైన మంత్రులతో వీలైనంతవరకు సంప్రతించితిమి

ప్రశ్న కొందరు సంస్థానాధీపుల ఖజానాలయందు కోట్లకొలది మొత్తము లుండవలసిన స్థితిలో తొమ్మిదిన్నర అణాలుకూడా లేవనుమాట నిజమేనా?

సర్దారు పటేలుగారు సంస్థానాధిపతులు అందరికీ సమస్థాయి లేదనేమాట అందరికీ తెలిసినవిషయమే(సభలోనవ్వు)

హైదరాబాద్ నవాబు 'ప్రివీపర్సు' సమస్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17 హైదరాబాదు సంస్థాన బొక్కసంనుంచి నవాబుకు సాలీనా ఒకకోటి రూపాయలు స్వంత ఉపయోగానికి ఇవ్వదలచినట్లు పత్రికలు ప్రకటిస్తున్న వార్తలు నిజమేనా అని శ్రీమతి దుర్గాబాయి నేడు అధినివేశశాసనసభలో ప్రశ్నించెను. వార్తలు నిజమైనవని కావని ఉపప్రధాని సర్దార్ పటేల్ సమాధానం చెప్పారు

సమ్మెనోటీసు జారీచేయకుండుటకు రైల్వేకార్మిక సంఘ తీర్మానం

అఖిలభారత సమాఖ్యనుండి కమ్యూనిస్టు సంఘాల బహిష్కారం

దినాపూర్ సమావేశతీర్మానాలు

సభనుండి కమ్యూనిస్టుల నిష్క్రమణ

పాట్నా, ఫిబ్రవరి 16. సమ్మె నోటీసు వాయిదా వేయవలసినదని వర్కింగు కమిటీవారు చేసిన సూచనను నేడు రైల్వే ఫెడరేషను మహాసభవారు 13 వోట్లతో బలపరచిరి పదిమంది ప్రతికూలంగా వోటు చేశారు

అఖిలభారత రైల్వేపనివారి సమావేశము అనుపేరుతో ఇటీవల కలకత్తాలో జరిగిన సమావేశమందు పాల్గొన్న రైల్వే యూనియనులపైనను, సభ్యులపైనను క్రమశిక్షణచర్య తీసికొనవలెననికూడ వర్కింగు కమిటీవారు ఒక సూచన చేసిరి

ఫెడరేషను సభ్యత్వముకొరకు ఈస్టిండియను రైలురోడ్డు పనివారి సంఘము, ఓ. టీ. రైలు రోడ్డు పనివారి సంఘము పెట్టుకొన్న దరఖాస్తులను వర్కింగు కమిటీ నిరాకరించెను.

తీర్మానాలు

రైల్వేఫెడరేషను మహాసభ వారితీర్మానములు చేసిరి

లీలోనా తీర్మానములపైన తీసికొనబడిన సమ్మెబాలటులో ఉత్సాహముతో పాల్గొన్న రైల్వేపని వారందరు అభినందించబడిరి ఫెడరేషను అధ్యక్షునితో రైల్వేలమంత్రి చేసిన సమాలోచనలు ప్రభుత్వము వారి వైఖరిలో మార్పు తెలియజేయుచున్నవి, కొత్తగా ఏర్పడిన కరువు భత్యవిధానమును ఆమోదించుట పలన చిన్న కుటుంబములు గల పని వారికి లాభించినను, రైల్వేఫెడరేషనుతో చేసిన ఒడంబడిక నల్లంఘించి పౌకర్యములు తగ్గించుటవలన అనేక వేలమంది పని వారికి తీరని నష్టము కలుగుటను గురించి ఫెడరేషనువారు ఆందోళనతో గమనించుచు, ప్రభుత్వము వారి ఉల్లంఘనను గురించి తగు చర్యతీసికొను అధికారమును తమకు ఉంచుకొనుచున్నారు సంస్థాన వైఖరిను గురించి ప్రత్యేకమీటింగు వారు విచారణ చేయుచున్నారు మరికొద్ది మాసములలో అనుకూల నిర్ణయములు జరుగనిచ్చు నాగపూరు సమావేశానంతరము చేయబడిన మూడు తీర్మానముల

(2-వ పేజీ చూడుడు)

తూర్జర్మనీలో రష్యనుసేనల హెచ్చింపు

బెర్లిన ఫిబ్రవరి 16 తూర్పు జర్మనీలోని సైన్యములను హెచ్చించుటకు రష్యనులు పైశ్యపై సైన్యములను తెచ్చుచున్నారని అమెరికను అధికారులు నడుపు జర్మను పత్రిక నేడు వ్రాసెను

సోవియటు యూనియనుకు పరిహారములను తీసికొనిపోవు జర్మను పైలుపనివారు ఈ విషయము చెప్పిరట

ఇన్సీన్ పునరాక్రమణకు కరెన్ ల ఎదురుదాడి

మాండలే సమీపపోరాటంలో 55 మంది కమ్యూనిస్టులు హతమైనట్లు అధికార ప్రకటన

రంగూన్, ఫిబ్రవరి 16 ఇన్‌సీన్ కేరన్ విప్లవకారులకు స్వాధీనమైపోయినది ఈ ప్రదేశము రంగూనుకు 15 మైళ్ల దూరములో నున్నది వారు ఆ ప్రదేశమున బలమైన స్థావరము నేర్పరచుకొని అచ్చటి నుండి తీవ్రపద్ధతిని యెదురు దాడులు సాగించుచున్నారు ఇటీవల ప్రభుత్వ సేనలకు ఖాళీకాకిన ప్రాంతములనన్నిటిని తిరిగి సంపాదించుటకు బలమైనప్రయత్నము చేయుచున్నారు అని ఒక ప్రభుత్వప్రకటనయే అంగీకరించుచున్నది కేరనులు కీలకస్థానముగా ఉపయోగించుచున్న ఒక బౌద్ధ విహారమును తాము స్వాధీనమొనర్చు కొంటిమనికూడ ఈ ప్రకటనలో ప్రభుత్వము తెల్పుచున్నది.

నేటిరాత్రి వెలువడిన మరియొక ప్రభుత్వప్రకటనలో, రంగూనకు 220 మైళ్లు ఉత్తరముగా, హెలేను అను ప్రదేశమున 50 మంది కమ్యూనిస్టులను చంపివేసితిమని తెల్పుచున్నారు రంగూనకు 70 మైళ్లు వాయవ్యముగా, ఇన్‌సీన్ సరిహద్దులలో కమ్యూనిస్టులు ప్రభుత్వసేనలతో తలపడుచున్నట్లు అదే ప్రకటనలలో తెలుపబడుచున్నది ఈ సెలారంభములో ఆ పట్టణము నుండి తరిమివేయబడిన కేరనులు తిరిగి పరిసరములలో మూగుచున్నారని ప్రకటింపబడినది ఇంకా ఆ ప్రకటనలో ఈ క్రింది వివరములు తెలుపబడుచున్నవి

'మాండలేవద్ద జరుగుచున్న యుద్ధములో 55 మంది కమ్యూనిస్టులు చంపబడిరి ఇన్‌సీన్ - రంగూన్‌రోడ్డుమీదవున్న మూడు

(2-వ పేజీ చూడుడు)

ప్రపంచ ఆరోగ్యసంస్థనుండి సోవియట్ వర్గం నిష్క్రమణ

జెనీవా, ఫిబ్రవరి 16 సోవియట్ యూనియన్, బైలోరష్యా, యుక్రేన్‌లు, తలవనితలంపుగా ప్రపంచ ఆరోగ్యసంస్థలో తమసభ్యత్వములకు రాజీనామానిచ్చినవని నేడిక్కడ ప్రకటింపబడెను. ప్రపంచఆరోగ్యసంస్థ ఐక్యరాజ్యసమితిచే నెలకొల్పబడిన పదకొండు ప్రత్యేక సంస్థలలో ఒకటి. ఈ మూడు రాజ్యములు, ఐక్యరాజ్యసమితి అనుబంధసంస్థలలో దేనినుండియైనా రాజీనామా నిచ్చుట కిదే ప్రథమం.

ప్రపంచ ఆరోగ్యసంస్థ యింతవరకూ చేసినపని తమ కేమాత్రమూ సంతృప్తికరముగా లేదని తెల్పుచూ, మూడు రాజ్యములు ఒకేమాదిరిగా రాజీనామా పత్రములను, ఆరోగ్యసంస్థ ప్రధాన కార్యాలయమునకు పంపినవి

సంస్థ పరిపాలనయంత్రం, విపరీతముగా విస్తరించుటచే ఖర్చుగూడా చాలాపెరిగినదని మూడు రాజ్యాలు ఫిర్యాదుచేసినవి

రాజీనామాచేయ వీలులేదు

ప్రపంచ ఆరోగ్యసంస్థ నిర్వహణాధిపతి డా॥ బ్రూక్‌చిపోమ్, రాజీనామా పత్రములకు తంతిమూలముగా సమాధానమొసంపుచూ, "ప్రపంచ ఆరోగ్యసంస్థనుండి యే రాజ్యముగూడా రాజీనామా యిచ్చుటకు వీలులేదనీ సంస్థ నియమ నిబంధనావళిలో, రాజీనామా అవకాశముకల్పించబడలేదని, యీ నిబంధనావళిని 2/3 వంతు మెజారిటీతో ఐక్యరాజ్యసమితే మార్పుచేయవలెనని" సోవియట్ యూనియన్ బైలోరష్యా, యుక్రేన్‌లకు స్పష్టపరచెను

ఈ మూడు రాజ్యములు తమ రాజీనామాలను పునరాలోచించునట్లు చేయుటకుగాను, నిర్దుష్టమైన చర్య గైకొనవలసినదిగా కోరుచూ, సంస్థలోని మిగతా సభ్యత్వ రాజ్యములకు, చిపోమ్ తంతి సందేశములు పంపెను

ప్రకటన
మదరాసు - బెజవాడ
తిరిగి
బెజవాడ - మదరాసు
మా క్రొత్త సర్వీసు 21-2-1949 నుండి ప్రారంభమగును.
వివరములకు.
డెక్కన్ ఎయిర్‌వేస్ లిమిటెడ్,
కన్నెమెర హోటల్ అనెక్సు
మౌంట్‌రోడ్డు, మద్రాసు.
ఫోన్ 84344. గ్రామము
ఎయిర్‌పోర్టు. 80755 'Deccarair'
కరవన్‌సారి హోటల్
ఏలూరు రోడ్డు,
బెజవాడ.

గంటల పంచాంగం

సర్వధారి సం॥ మాఘ బ॥ షష్ఠి
1949 సం॥ ఫిబ్రవరి 18 శుక్రవారం
శు॥ షష్ఠి రా 8-6 స్వాతి రా 10-40 వర్జ్యం రా 4-6 ల 5-40 మ
బ॥ సప్తమి ఫిబ్రవరి 19 శనివారం
శు॥ సప్తమి సా 6 39 విశా రా 9-59 వర్జ్యం రా 1-58 ల 3 38 మ.

ఆంధ్రపత్రిక
సర్వధారి సం॥ మాఘ బ॥ షష్ఠి
శుక్రవారం

రైల్వే కార్మికసంఘ నిర్ణయం

ముందు ఆలోచనలేక, దేశక్షేమాన్నీ, తమ ప్రయోజనాలను గ్రహింపలేక సమ్మె చేయడం గురించి పనివారి సమ్మతి తెలుసుకోవడానికి అఖిల భారత రైల్వే కార్మికసంఘం నాగ్‌పూర్‌లో చేసిన తీర్మానం ఎంత తొందరపాటు చర్యయో గుర్తించి, రైల్వే బోర్డుకు సమ్మె నోటీసును జారీ చేయడాన్ని ప్రస్తుతానైనా విరమించుకొన్నందుకు రైల్వే కార్మిక సంఘం అభినందింప తగియున్నది. తంతీ, తపాలా పనివారికి సమ్మె సంకల్పాన్ని విరమించ వలసిందిగా పలహా ఇచ్చిన శ్రీ జయప్రకాశ్ నారాయణ్, రైల్వే కార్మికులకు సలహా ఇవ్వడం అసంభవం కాకపోయినా, అవ్యక్తచర్యగా ఉండేది. అయితే తంతీ తపాలా పనివారి సంఘంలో కమ్యూనిస్టుల ప్రాబల్యం తక్కువ. సమ్మెను నిరుత్సాహ పరచినా, ప్రస్తుత నాయకత్వానికి భంగం కలగదు.

అఖిలభారత రైల్వే కార్మిక సంఘం అలాకాదు. దినాపూర్ సభలో జరిగిన అల్లరి ఈ విషయాన్ని స్పష్టం చేస్తుంది. నాయకులుగా ఎవరున్నా, చాలాకాలంగా ఈ సంఘంలో కమ్యూనిస్టుల ప్రాబల్యమే ఎక్కువగా ఉంటూ వచ్చింది అయినా దేశవ్యాప్తసమ్మె సాగించడానికి వీరు సాహసింపలేక పోయారు. ఇప్పటివరకూ ఆలాంటి సమ్మెను నిర్వహించడానికి పరిస్థితులూ అంత అనుకూలంగా లేవు. దేశంలో ఏర్పడిన నిస్పృహనూ, కార్మికవర్గాల్లోనూ, మధ్య తరగతివారిలోనూ ఏర్పడిన అసంతృప్తినీ వినియోగించుకొని, తమ అపేక్షలను సాధింపగలమని భావించారు.

అట్టి సంకల్పం గలవారి నాయకత్వంకింద ఉన్న అధీనసంఘాలను అఖిలభారత రైల్వే కార్మికసంఘం నుండి తొలగించివేస్తూ దినాపూర్ సమావేశం తీర్మానించుట సంతసింపతగ్గ విషయం. ఇంకమీదట రైల్వే కార్మికప్రతినిధులతో వ్యవహరించడం ప్రభుత్వ ప్రతినిధులకూ సులభం. ఒకే సంఘంలో ఉంటున్న కొందరు ఏమైనా సమ్మె చేస్తామని, మరి కొందరు, రాజీ సంభాషణలు సాగిస్తామని అంటున్నప్పుడు ప్రభుత్వం ఒక నిర్ణయానికి రాలేదు. వీరి కగ్రహపు కోరికలనుతీర్చినా సమ్మె అనివార్యం కానున్నపుడు, ఖర్చులెక్కువ చేసుకొని సమ్మెను తెచ్చుకోవడంకంటె, పరిణామాన్ని నిరీక్షించటానికే ప్రభుత్వం సిద్ధపడుతుంది. కాని భారతప్రభుత్వం, న్యాయమైనా, అన్నివిధాలా సమర్థనీయం అయినా, అలాంటి విధానాన్ని అనుసరించక, ప్రస్తుత ఆర్థికస్థితు లన మతించినంతవరకు కార్మికుల కోరికల నన్నింటిని అంగీకరించెను కార్మిక నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ కూడ ఈసత్యమును అంగీకరించెను తాము కోరినవాటి నన్నింటినీ పూర్తిగా అంగీకరింపక పోయినా, చాలావరకు ప్రభుత్వం అంగీకరించినట్లు ది నా పూరు మహాసభ అధ్యక్ష ప్రసంగంలో వారు ప్రకటించిరి రైల్వే శాఖా మంత్రి శ్రీయత్. గోపాలస్వామి అయ్యంగారు "కార్మికులు కోర్కెల యెడల న్యాయంగానే గాక సాధ్యమైతే ఔదార్యంతో ప్రవర్తించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది" అని విస్పష్టంగా ప్రకటించిన తరువాత కూడా కార్మికులు తమ సమ్మె సంకల్పాన్ని విరమించకపోయిన, ఆత్మవినాశన మార్గాన్ని అనుసరించినవారగుదురు. కార్మిక ప్రతినిధులతో సంప్రతింపులు సాగించడానికి తాము ఎప్పుడూ సిద్ధమే, అని రైల్వే మంత్రి హామీ ఇచ్చిన తరువాతకూడా అఖిల భారతరైల్వే కార్మికసంఘం బేపరతుగా సమ్మె సంకల్పాన్ని విరమించుకోకపోవడం, విపరీతంగా ఉంది. రైల్వే కార్మికుల 16 కోరికల విషయంలో ప్రభుత్వం చాలా అనుకూలంగా నిర్ణయాలు చేసింది అని అంగీకరిస్తూ, ఇకముందు జరిగే సంప్రతింపులవల్ల మరికొన్ని ప్రయోజనాలు లభించగలవని నమ్ముతూ పూర్వపు నిర్ణయాన్ని పూర్తిగా ఉపసంహరించుకోక పోవడం ఏవిధంగానూ సమర్థనీయం కాదు. అయినా ఇట్టి పలెనే ఇంక ముందుకూడా రైల్వే కార్మికులు, కార్మికనాయకులు బెదిరింపు సమ్మెలను, సమ్మె బెదిరింపులను కట్టిపెట్టి, సమాధాన మార్గాన్ని అనుసరింతురని విశ్వసిస్తున్నాం.

రైల్వేలు భారతప్రభుత్వ పరంగా ఉన్నవి. ఇతర కీలక పరిశ్రమలనుకూడా ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కార్మికనాయకులు ఆందోళన చేస్తున్నారు వీరిఆందోళన ఫలించాలంటే, జాతీయమైన పరిశ్రమలు సవ్యంగా నిర్వహింపబడాలి. ఆబాధ్యత కార్మికులపైనే ఉంది. ఇతర ఉద్యోగులందరికంటె ఆర్థికంగా మంచి స్థితిలో ఉన్న రైల్వేకార్మికులే ఈబాధ్యతను నిర్వహింపవలసి ఉన్నది

రైల్వే కార్మికుల సమ్మెకు ప్రజల సానుభూతి లేదని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ కార్మికులకు తెలిపెను ప్రజా సానుభూతి లేని కార్మికుల సమ్మెలు ఎలాపరిణమిస్తనో ఇటీవల చెన్నపట్టణంలో జరిగిన ప్రభుత్వ మోటారువాహన కార్మికుల సమ్మె స్పష్టం చేసింది సామాన్యప్రజల సానుభూతి లేకపోవడానికి గల కారణాలనుకూడా శ్రీ జయప్రకాశ్ కార్మికులకు తెలిపి ఉండిన వారు సమ్మె సంకల్పాన్ని బేషరతుగనే ఉపసంహరించుకొని ఉండేవారు. ఇటీవల ప్రభుత్వం జీతాలను హెచ్చించి కరువు భత్యాలను పెంచిన తరువాత, వీరి పరిస్థితికంటె సామాన్య ప్రజల పరిస్థితి అధ్వాన్నమైనది కార్మికుల సమ్మెలవలన మరింత అధ్వాన్నం అవుతుంది రైల్వే ప్రయాణం దుర్భరమైంది సాకర్యాలు వృద్ధి కాలేదు. అందుకు ఏమీ చేయని ప్రభుత్వం కార్మికుల కోరిక లన్నింటిని మన్నించి, ప్రజల అసంతృప్తిని కార్మిక వర్గాలపై మరల్చినది ద్రవ్యోల్బణానికి ఈ హెచ్చు జీతాలే కారణం అనే అభిప్రాయంకూడా ప్రజల్లో వ్యాప్తిస్తున్నది. కనుకనే ప్రజలు సానుభూతి చూపడం లేదు. ఏ సమ్మె విషయంలో అయినా, ప్రస్తుతస్థితి చక్కబడనంతవరకూ ప్రజల వైఖరి అలాగే ఉంటుంది.

ఇజ్రాయిల్‌తో అరబ్ రాజ్యాల ఒడంబడికలు

వచ్చేవారం రోడ్స్‌దీవిలో సంప్రతింపులు ప్రారంభం

రోడ్స్, ఫిబ్రవరి 17 ఈజిప్టుతో చేసుకున్న యుద్ధవిరమణ ఒడంబడికపై సంతకాలు అయిన వెంటనే ఇజ్రాయిల్‌కు మిగతా అరబ్ రాజ్యాలతోకూడా ఒడంబడికలు కుదరగలవని ఇక్కడి విషయజ్ఞుల వలన తెలియవచ్చినది.

ఈజిప్టుతో ఒడంబడిక అనుకుంటున్నంత త్వరగా పూర్తి అయితే, ట్రాన్స్‌జోర్డాన్‌తో ఇజ్రాయిల్ శాంతి సంభాషణలు వచ్చేవారం మధ్యలో సే ప్రారంభం కాగలవు

ఇజ్రాయిల్ లెబనాన్ల మధ్య ఒడంబడిక ఇంచుమించు తయారైంది

ఈజిప్టుతోఒడంబడిక పూర్తి కాగానే లెబనాన్‌తో ఒడంబడిక కుదురుతుందని అనుకుంటున్నారు ఈజిప్టు ఇజ్రాయిల్ సంభాషణలను మధ్యవర్తి సాధ్యమైనంత శీఘ్రంగా పూర్తిచేయవలెననిప్రయత్నించుచున్నా, సంతకాలు పెట్టడానికి ఇంకా కొంత ఆలస్యం అవుతుంది ఈజిప్షియన్ ప్రతినిధులు ఒడంబడిక పూర్తిపాఠమును కైరోకుపంపి ప్రభుత్వములెక్క ఆమోదమును తిరిగి పొందినగాని సంతకము చేయమనుచున్నారు షాలతీనా పరిస్థితిని చర్చించుటకు సిరియా, లెబనాన్, ఇరాన్ అధికారులు త్వరలో సూచ వేళమగుదురు

రోడ్సులో ఇజ్రాయిల్ ఈజిప్టు ప్రతినిధులకు ఒడంబడిక

టెలిఏవీవ్, ఫిబ్రవరి 16 ఇజ్రాయిల్ సేనాని కర్నల్ యాడిన్ విదేశాంగ శాఖా నిపుణుడు రూవేన్ షిలో ఇజ్రాయిల్ ప్రభుత్వంతో సంప్రదింపులు పూర్తి చేసుకొని ఇవాళ రోడ్సుకు తిరిగివచ్చిరి పాలస్తీనా మధ్యవర్తి ప్రతిపాదించిన యుద్ధవిరమణ ఒడంబడికపై సంతకము చేయుటకు ఇజ్రాయిల్ ప్రభుత్వం వీరికి అనుజ్ఞ ఇచ్చినట్లు తెలియుచున్నది ఈజిప్టు సరిహద్దున ఉన్న జొజా అను పట్టణమును యుద్ధవిరమణ పర్యవేక్షణ సంఘమునకు కార్యాలయంగా చేయవలెనని మధ్యవర్తి తన ఒడంబడిక ముసాయిదాలో సూచించెను, ఈ అంశంమీదనే ఇజ్రాయిల్ ఈజిప్టు ప్రతినిధులకు ఇన్ని రోజులుగా రాజీ కుదరలేదు

సమితి విమానములపై కాల్పులు

హైఫా, ఫిబ్రవరి 16 బైరూట్ అమ్మాన్‌లమధ్యగతిపోమవారంనాడుమాయమైపోయిన ఒక ఐక్యరాజ్యసమితికన్సోల్ బ్రిటిషు నమునవెదకి ఆమాకీ తెలుసుకొని వచ్చుటకై పంపిన రెండు డకోటావిమానములు, తిరిగి తిరిగి లాభం లేదని విమానాశ్రయానికి మరలివచ్చుచుండగా, దోవలో శత్రువు కాల్పులకు గురిఅయినవని ఐక్యరాజ్యసమితి అధికారులు నేడిక్కడి కెప్పిరి మాయమైపోయిన విమానంలో ఇద్దరు బ్రిటిషువారున్నారట ఈ సంఘటన చాలా తీవ్రమైనదని అధికారులు వ్యాఖ్యానించిరి డకోటా విమానములమీద సిరియన్లు కాల్పులు జరిపిరన్న మాట నిరాధారమని డా॥ రాల్ఫ్‌బంచ్ ఇంతకుముందే ఖండించెను

పాలస్తీనా మధ్యవర్తి సంఘం

కైరో, ఫిబ్రవరి 16 ఐక్యరాజ్యసమితి పాలస్తీనా మధ్యవర్తిసంఘం(అమెరికా, ఫ్రాన్సు, టర్కీల ప్రతినిధులు ఇందులో సభ్యులు) నాల్గురోజులు కైరోలోఉండి ఇవాళ పోదీ అరేబియాకు బయలుదేరినది పాలస్తీనా విషయమై ఈజిప్టు వృద్ధసంఘమన్ సభ్యులకు విశదంగా వివరించబడినది

ఇజ్రాయిల్ రాజ్యాధ్యక్షుడు డా॥ వైజ్మన్

జెరూసలెం, ఫిబ్రవరి 17 యూదు రాజ్యం ఇజ్రాయిల్‌కు ప్రథమ అధ్యక్షుడుగా డా॥ ఛయిమ్ వైజ్మన్‌ను నేడు రాజ్యాంగ పరిషత్తు ఎన్నుకున్నది

రాజ్యాంగము సాయిదా

టెల్‌అవీవ్, ఫిబ్రవరి 16 ఇజ్రాయిల్ విదేశాంగశాఖ సలహాదారైన డా॥ లియోకోవ్ ఇజ్రాయిల్‌కు ఒక రాజ్యాంగ ముసాయిదాను తయారు జేసెను ఇది ఇజ్రాయిల్ రాజ్యాంగ పరిషత్తుకో సర్వులకు ప్రాతిపదికగా ఉపయోగపడును ఆధునిక భావములతోబాటు దైవ కారుణ్యానికి ఆధార సంప్రదాయముల ప్రాబల్యంకూడా ఈ ముసాయిదాలో విస్పష్టంగా గోచరిస్తుంది

ఇతర దేశాలతో భారత దేశ వ్యాపార లావాదేవీల స్థితి

అధినివేశశాసనసభలో శ్రీ కె. సి. నియోగివివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 నేడు అధినివేశ శాసనసభలో ప్రశ్నోత్తరముల సమయమున వాణిజ్యశాఖమంత్రి కె.సి నియోగి భారత విదేశ వాణిజ్యాభివృద్ధికి ప్రభుత్వము గైకొనిన చర్యలనువివరించెను. ఈ చర్యలు రెండుతరగతులుగానున్నవి. ఒకటి విదేశములన్నింటికీ, ఎగుమతులను ప్రోత్సహించుట, రెండవది, ముఖ్యముగాహార్డ్‌కరెన్సీ అనగా డాలర్ మొదలగు ద్రవ్యమానముగల దేశములకు వస్తువుల ఎగుమతిని ఎక్కువచేయుట.

"యుద్ధానంతరం, 200 వస్తువులు ఎగుమతిపై కంట్రోలు తొలగింపబడెను జాతీయ అంతర్జాతీయ వస్తుప్రదర్శనలలో, భారతవాణిజ్య ప్రాతినిధ్యము ఎక్కువ చేయబడెను. వివిధదేశములకు భారత వాణిజ్య ప్రతినిధివర్గములు పంపబడినవి వివిధదేశములతో వాణిజ్య ఒడంబడికలు కుదుర్చుకొనబడినవి

రెండవతరగతికి చెందినవస్తువులు సులభముగా లభించే ద్రవ్యమానముగల దేశములకు కొన్నివస్తువుల ఎగుమతిపై కంట్రోలు విధించబడెను ఆ వస్తువులు యథేచ్ఛగా హార్డు కరెన్సీ దేశములకు ఎగుమతిచేయుటకు అనుమతించబడెను

భారతప్రభుత్వం యేయే దేశములతో వాణిజ్య ఒడంబడికల కుదుర్చుకొన్నదీ యేయే దేశములతో వాణిజ్యసంప్రదింపులు జరుపవలెనను కొనుచున్నదీ, కె సి నియోగి వివరించెను ఈ దిశన నుదహరించిన దేశములతో భారతప్రభుత్వం వాణిజ్య ఒడంబడికలు కుదుర్చుకొన్నది ఆంగ్లో అమెరికన్ జర్మనీ, యుగోస్లావియా, పాకిస్థాన్, జపాన్, ఈ దిశన పేర్కొనిన దేశములతో వాణిజ్య సంప్రదింపులు జరపవలెనని భారతప్రభుత్వం సంకల్పించుచున్నది ఇటలీ, ఫ్రాన్సు, బెల్జియం, స్విట్జర్లాండ్, రష్యా, పోలండ్, ఫిన్లండు, ఆస్ట్రియా, చెకస్లవేకియా సోవియట్ జర్మనీ, హంగరీ, స్వీడన్ అఫ్ఘనిస్థాన్, ఇరాక్, ఇరాన్, ఈజిప్టు, సయాం, సిలోన్, టిబెట్, బర్మాలు

కొన్ని ఆసియా రాజ్యములతో యింతవరకూ జరిగిన వాణిజ్య సంప్రదింపులను గురించి కె సి నియోగి వివరించెను.

అఫ్ఘనిస్థాన్ భారత వాణిజ్య ప్రతినిధి రాయబారవర్గం క్రితం అక్టోబర్‌లో అఫ్ఘనిస్థాన్ వెళ్ళినప్పుడు వ్యాపారమునకు సంబంధించిన మామూలు విషయముల చర్చింపబడెను అఫ్ఘనిస్థానునుండి పండ్లు ముడిప్రత్తి భారతదేశమునకు భారతదేశం నుండి బట్టలు టీ, పంచదార, పొగాకు, అఫ్ఘనిస్థాన్‌కు ఎగుమతినిగురించి వాణిజ్య సంప్రదింపులు యత్రప్రధానముగా చర్చింపబడును ఇప్పుడు యీ దేశమునకువచ్చిన అఫ్ఘన్ ప్రతినిధివర్గముతో వాణిజ్య సంప్రదింపులు కొనసాగుచున్నవి

ఇరాన్ - అఫ్ఘనిస్థాన్ వెళ్లిన భారత వాణిజ్య రాయబారవర్గము ఇరాన్ ప్రభుత్వముతోకూడా సంప్రదింపులు జరిపినది ఇరానియన్ ప్రభుత్వపు దిసుమతి కంట్రోలుచట్టం మూలముగా, అక్కడి విదేశీయులు, భారతీయులు, వ్యాపారాభివృద్ధి చేయలేకనున్నారను విషయమును, ఇరాన్ ప్రభుత్వదృష్టికి తెచ్చుట జరిగెను ఈయిబ్బంది తొలగుటకు వీలుగా, దిసుమతి చట్టము సవరింపబడునని, ఇరాన్ ప్రభుత్వము భారత రాయబారవర్గమునకు హామీ యిచ్చెను. భారతదేశము ఇరాన్‌కు బట్టలు, జనపనార వస్తువులు ఎగుమతి చేయును ఇరాన్ భారతదేశమునకు, ఎండబెట్టినపండ్లు, వైద్యమునకు పనికివచ్చే మూలికలు, తోళ్లు, ఉన్ని, ఇసుము, రగి, సీసము, మాంగనీసు రెడ్ ఆక్సైడ్, తివాచీలు, శాలువలు, సిల్కులు, మొదలగు వాటిని ఎగుమతిచేయును

ఇరాక్ తన ఖర్జూరపండ్ల వ్యాపారాభివృద్ధి విషయమై భారత ప్రభుత్వముతో సంప్రదింపులు జరుపుటకుగాను, ఇరాక్ వాణిజ్యప్రతినిధివర్గము యిటీలీ ఢిల్లీకి వచ్చెను జనపనార వస్తువులు, బట్టలు భారతదేశం ఎగుమతిచేయు విషయమైకూడా, భారతప్రభుత్వముతో ఇరాక్ ప్రతినిధివర్గము చర్చించెను ఈ రెండింటిలో సవరణలు చేసే విషయమున, కొంత పరుపాయము కల్పించుటకు భారతప్రభుత్వం సమ్మతించినది ఇందుకు ప్రత్యామ్నాయముగా, ఇరాక్ తనకు మిలుగాఉన్న బార్లీని భారతదేశమునకు ఎగుమతి చేయును

ఈజిప్టు 1949 మార్చిలో ఈజిప్టు వాణిజ్య రాయబారవర్గము యీదేశమునకు వచ్చి వాణిజ్య ఒడంబడిక కుదుర్చుకొనుటకు ఈజిప్టు ప్రతినియోగము ఎగుమతి చేయును భారతదేశము పత్తి, నూనె గింజలు, పుగాకు ఎగుమతి చేయును

టిబెట్ 1950 సంవత్సరం టిబెట్ వాణిజ్య ప్రతినిధివర్గం యీడికు వచ్చి కొంత రహస్య వాణిజ్య సంప్రదింపులను జరిపి వెళ్ళెను ఉభయ దేశముల వ్యాపారాభివృద్ధిమీదనే ఇరిగిన ఆ సంప్రదింపులను కొనసాగించుటకుగాను, తిరిగి మరలయిప్పుడు టిబెట్ ప్రతినిధివర్గము యిక్కడకు వచ్చెను మూడు ముఖ్యసమస్యలపై సంప్రదింపులు జరిగినవి అవి బంగారము కోసము, 20 లక్షల డాలరులను విడుదల చేయుట మిగతా దేశములకు ఎగుమతిచేసే ఉన్నిపై టిబెట్ సంపాదించుకొను విదేశద్రవ్యమును, టిబెట్ ఆక్రమించుకొనుట భారతదేశమునుండా టిబెట్‌కు దిగుమతి అయ్యే విదేశవస్తువులపై దిగుమతి సుంకమును భారత ప్రభుత్వము విధించకుండుట

అయితే అపలే డాలర్లు కొరతగా నున్నందున, 20 లక్షల డాలరులను ఇవ్వలేమని భారత ప్రభుత్వం చెప్పినది.

దిగుమతి సుంకము విధింపువిషయమై, టిబెట్‌నుండి తగినంతగా ప్రతిఫలం లభించునట్లుపడితేభారతప్రభుత్వంఆలోచించును

సయాంతో వాణిజ్య ఒడంబడిక కుదుర్చుకొనవలెనని ఆలోచనలోఉన్నది

బర్మాలో పరిస్థితి అల్లకల్లోలముగా నుండుటచే యిప్పటికప్పుడే వాణిజ్య ఒడంబడిక కుదుర్చుకోవలెననిఆలోచనలోలేదు.

ఇవేలే, బియ్యం సప్లయి విషయం మాట్లాడుటకుగాను బర్మాకు ఒక ఉద్యోగిని భారత ప్రభుత్వం పంపినది. కాని, బర్మా ప్రభుత్వ వైఖరి సమంజసముగా లేదు టన్నుకు 50 పౌనలు కావలెనని అడిగినది పరిస్థితి జాగ్రత్తగా ఆలోచించబడుచున్నది అక్కడి పరిస్థితులు కొంచెం కుదుటపడగానే వాణిజ్యఒడంబడిక విషయమై చురుకుగా ప్రయత్నం చేయబడును.

మద్రాసుకు సర్దార్ పటేల్ రాక

యన్. జి. రంగాగారి ప్రకటన

ఢిల్లీ, ఫిబ్రవరి 16 ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యన్. జి రంగాగారు యీ దినప్రకటన చేయుచున్నారు

"సర్దార్ పటేలుగారిని రెండుదినముల పాటు తమముగ్గురు ఉంచుకొని సంతోషించు అదృష్టము కల్గినందులకు, ఆంధ్రులకు, తమిళులకు నా నేనభినందింపవలసియున్నది సర్దార్ జీ దక్షిణాదికివచ్చి చాలరోజులైనది వారిని దర్శనము చేసుకొన వలయునని ప్రజలకు కుతూహలముండుట సహజము సంస్థానప్రజలకు, ముఖ్యముగా హైదరాబాదు ప్రజలకు స్వాతంత్ర్యమును చేకూర్చిన మహాయోధుడుగా సర్దార్ జీ మనదేశమునకు వచ్చుచున్నారు దాక్షిణాత్యులు సర్దార్‌కు మహత్తరమైన ఆహ్వాన మొసంగగలరని నమ్ముచున్నాను

"23, 22 తేదీలలో, సర్దార్ జీ సందేశమును వినుటకు ఆంధ్రులెల్ల మద్రాసుచేరవలయును సరియైనపద్ధతిని పోలీసులతో సహకరించి సమావేశము విజయవంతమగునట్లు ప్రయత్నించవలయును"

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సమావేశము, ఫిబ్రవరి 21 వ తేదీ ఉదయం, మద్రాసులో జరుగగలదని, అధ్యక్షులు రంగా ప్రకటించుచున్నారు ఆయన ఆ తేదీ సాయంత్రం గాని మద్రాసుకురారు తమిళనాడ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కామరాజ నాడార్‌గారిని సమావేశమునకు అధ్యక్షత వహించవలసినదిగా సూచించిరి

మద్రాసులోని రెండు జిల్లా కాంగ్రెస్ సంఘములూ కలసి, సంయుక్తముగా బహిరంగ సభ నేర్పాటు చేసి, సర్దార్ పటేల్ ఆంధ్ర తమిళ సోదరుల కిలిస్వరూపం ఏకదేశముగ సంతోషమొసంగు అవకాశము కల్పింపవలెనని సూచించిరి

ఢిల్లీ విమానాశ్రయంలో చెబాంబుల అపహరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 ఢిల్లీ విమానాశ్రయంలోని రాయల్ ఇండియన్ వైమానిక కార్యాలయంలో 34 చేతి బాంబులు చేతిబాంబులకు ఉపయోగించే బారూదుల డబ్బాలు మూటినీ ఎవరో అపహరించారనీ, ఎలా ఇవ్వరు కనుగొనడం లేదనీ ఒక ప్రకటన తెలియజేస్తున్నది

రైల్వేకార్మికుల నిర్ణయం

(1-వ పేజీ తరువాయి)

విషయములో పరిస్థితులు మారినందున, దాని విషయమై ఇంకను సమాలోచనలు జరుగును కనుక, సాధ్యమైనంత వరకు ప్రతిష్టంభన కలిగించకుండా మార్గాంతరములన్వేషించుట రైల్వే ఫెడరేషనువారి వైఖరి కనుక, ఈ కోర్కెలను కొనసాగించుటకుగాను సమ్మెబాలటు ననుసరించి సమ్మెనోటీసు ఇవ్వక, సమాలోచనల ఫలితములు నిరీక్షించబడును, ఎన్ ఐ, బి బి సి ఐ, టి ఐ పి. రైల్వే యూనియనులు ఫెడరేషను కార్యనిర్వాహకులపై సాగించిన విషప్రచారమునకు తీవ్రముగ నిరసింపబడుచున్నారు వీరు స్వతంత్రముగ, ఫెడరేషను అనుమతిలేక, సమ్మెనోటీసు లిచ్చి ఫెడరేషనుపట్ల విద్రోహముగను విచ్ఛిన్నకరముగను ప్రవర్తించిరి, వీరు చెప్పిన సమాధానములను విన్నమీదట ఫెడరేషను వారు వీరి ప్రవర్తన విద్రోహకరముగ, విచ్ఛిన్నకరముగ నున్నదని నిశ్చయించి వీరిని ఫెడరేషనునుండి తొలగించుచున్నారు

ఫెడరేషనులో శాశ్వత్వముకొరకు ఈ ఐ, ఓ, టీల రైల్వేయూనియనులు పెట్టుకొన్న దరఖాస్తులను ఆమోదించకపోవుటనుగురించి సభలో విచారించుచు అధ్యక్షుడయిన జయప్రకాశనారాయణ "కమ్యూనిస్టులు చేయు 'గోల్మాలు' లక్ష్యపెట్టక మనము పని సాగింతుము," అని అన్నందుకు కమ్యూనిస్టుసభ్యులు అసమ్మతి ప్రకటించి, ఆయన తమూపణ చెప్పనను విక, ఆయన సభను ఒకపక్షమునకు తిప్పజూచుచున్నాడని ఆరోపించి బయటికి నడిచిపోయి, జయప్రకాశనారాయణ నాయకత్వమును ఖండించుచు నినాదములుచేసిరి. మరికొందరు వారికి విరుద్ధముగ నినాదములు చేసిరి ఈ సమయమున సభలో దీపములారిపోయి, కొంతకాలము సభ నిలచిపోయెను

కమ్యూనిస్టుల వైఖరి

పాట్నా, ఫిబ్రవరి 17 రైల్వే ఫెడరేషనువారు నేడు సమావేశమైనప్పుడు, నిన్న సభను విడిచిపోయిన కమ్యూనిస్టులు రాలేదు అందుచేత కమ్యూనిస్టులు నడపుచున్న యూనియనులను సభవారు ఫెడరేషనునుండి బహిష్కరించుటకు తీర్మానించినపుడు తీర్మానమునకు విశేష ప్రతిఘటనలేకపోయెను

"రైల్వేసమ్మెను సోషలిస్టులు ప్రతిఘటింతురు"

అహమ్మదాబాదు, ఫిబ్రవరి 17 మునిసిపలు ఎన్నికల సందర్భములో ఢిల్లీనుండి ఇక్కడకు వచ్చియున్న శ్రీమతి అరుణ అసఫాలీ, ప్రభుత్వమువారు అనేక విషయములలో రైల్వే పనివారి కోర్కెలకు అనుకూలించిరి కనుక సమ్మె జరుగకపోవచ్చునని యు, ఫెడరేషను నిర్ణయము నల్లంఘించి కమ్యూనిస్టులు సమ్మె సాగించినచో సోషలిస్టులు సమ్మెను ప్రతిఘటింతురనియు చెప్పెను

అహమ్మదాబాదు మునిసిపలు ఎన్నికలలో గల 64 స్థానములలో 20 స్థానములందు సోషలిస్టులు పోటీచేయుచున్నారు. కాంగ్రెసుపార్టి కున్న సర్వాధికారమును భగ్నముచేయుటకు ప్రతిపక్షము ఏర్పడవలెననియు, సోషలిస్టు పార్టీ అధికారములోనికి వచ్చినచో వారు పరిశ్రమలు జాతీయమొనరించి, ఉత్పత్తి హెచ్చించి, ద్రవ్యోల్బణాను అరికట్టుదురని శ్రీమతి అరుణ అసఫాలీ చెప్పెను.

కరెన్సీ ఎమరుదాడి

(1 వ పేజీ తరువాయి)

కేరన్ గ్రామములను ప్రభుత్వము స్వాధీనము చేసుకొన్నది తమెయినల్ ప్రాంతమునందున్న ఈ పండు గ్రామములనూ కేంద్రముగా చేసుకొని, కమ్యూనిస్టులు తరుగెరిల్లా దాడులు నెరపుచున్నారు

'కవచిరాత్రి రంబూన్ - ఇన్‌సేన్ రోడ్డుమీదనున్న, కాలేజియన్ ప్రాంతములో, కేరన్‌దళములు ప్రభుత్వ సేనల వ్యూహాలను ఛేదించి చొచ్చుకొనిపోవలెనని ప్రయత్నించినవి ఇన్‌సేన్ ప్రాంతము తిరిగి కైవసముచేసుకొనుటకు ప్రయత్నించుచున్న ప్రభుత్వసేనలలోని, చిన్, కాచిన్ రైఫిల్ దళములు, గయెగాన్ ప్రాంతమునందొక బలమైన స్థావరమును సంపాదించినవి ఈ ప్రాంతము నందు ప్రభుత్వ పరిస్థితి క్రమేపీ వృద్ధిచెందుచున్నది

రంగూనుకు, నీటిసరఫరాలు చేయుటకు గల రిజర్వాయరు మొగలో విస్ఫోటకాయల చర్యాల్ల కనబడిన ఈ 12 రోజులుగానూ రంగూనులో నీళ్లులేవు, తిరిగి నేడు ఈ నీటి సరఫరాలు పునరుద్ధరింపబడినవి

రైల్వేశాఖలో కరువుగుత్యములను తగ్గించుటకునూ, 4 వ వంతు పనివారలను తగ్గించివేయుటకు నూ బర్మాప్రభుత్వము ఇటీవల నొక నిర్ణయము చేసినదనుకు రమఅసమ్మతిని తెల్పుటకుగా, 2 వేలమంది రయిల్వే కార్మికులు నేడు సమ్మెచేసిరి

"గగననౌక"

అమెరికాలో నిర్మాణం

వాషింగ్‌టన్, ఫిబ్రవరి 16: గగన వీధిని, 15 మైళ్ళకుమించిన ఎత్తున, గంటకు 10 వేల మైళ్ళ వేగముతో పోగల "నౌకను" నిర్మించుటకు అమెరికనుప్రభుత్వ శాస్త్రవేత్తలు రహస్య పరిశోధనలు చేయుచున్నట్లు, విమాన నిర్మాణములో ప్రసిద్ధికెక్కిన రైట్ కార్పొరేషనువారు నేడు ప్రకటించిరి

హాలెండ్ జంకు

(1-వ పేజీ తరువాయి)

నిర్మాణం విషయములో ప్రతిష్టంభనను అధిగమించుటకు, ఇండోనీషియాలో డచ్చి హైకమిషనర్‌గా వున్న డా॥ లూయీబీల్ ఒక పథకం తయారుచేసి ప్రభుత్వమునకు సమర్పించెను స్థూలముగా చెప్పవలెనన్న లూయీబీల్ పథకం మూడు ముఖ్యమైన శిఫారసులు చేయుచున్నది (1) ఇండోనీషియా సంయుక్తరాష్ట్రములకు, ఇండోనీషియా సంయుక్తరాష్ట్రముల రిపబ్లిక్ అని పేరు పెట్టరలెను. (2) వీలైనంత త్వరలో సర్వస్వతంత్రాధికారము యీ ప్రభుత్వమునకు దత్తము చేయవలెను

"ఇండోనీషియన్ ప్రతినిధులతో ఫెడరల్ ప్రభుత్వం యేర్పడినతర్వాత యీ ఫెడరల్ ప్రభుత్వముతో నెదర్లాండు ప్రభుత్వం సహకరించును అయితే నెదర్లాండ్-ఇండోనీషియన్ యూనియన్‌కు సంబంధించి, ఒకట్టరు అధికారదత్తతకు పూర్వమే జరుగవలెను విడివిడిగా సంధి ఒడంబడికలుకూడా జరుగవలెను వీటిద్వారా, ఇండోనీషియా తనరాజ్యాంగ వ్యవస్థను తానే నిర్మించుకోగలుగును"

"(2) తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వం యేర్పడిన తరువాత, సర్వ స్వతంత్రాధికారమును, తర్వాత ఇండోనీషియన్లు పరమగుట యేర్పాటు చేయు నిమిత్తం, హేగ్‌లో రౌండుటేబిల్ సమాలోచనలు జరుగవలెను

"ఇది లూయీబీల్ పథకం యొక్క సారాంశం ఈ పథకమును సూత్రప్రాయముగా డచ్చి ప్రభుత్వం ఆమోదించినది

రిపబ్లికన్ నాయకులతో ఒడంబడిక కుదరగానే, రిపబ్లిక్ ప్రతిత్వ పునరుద్ధరణ సమస్య దానంతే అదే లేచి పోగలదు" అని వలస శాఖామంత్రి మెర్సిలీన్ అనెను.

డా॥ బీల్‌తో సంప్రదించిన మీదట ఇండోనీషియా యొక్క తాత్కాలికంచు యుండవలెనను ఈజిప్టు ప్రతినిధి ఈ అభిప్రాయమును బలపరచుచు జాప చేసిన ప్రమాదమును చెప్పెను

బ్రిటిషు ప్రతినిధి వాయిదాను బలపరచుచు, ఫిబ్రవరి 15 కమిటీవారి కిచ్చిన గడువేగాని డచ్చి ప్రభుత్వమువారి కిచ్చిన గడువు కాదనెను దీనిని కెనడా ప్రతినిధి జలపరచెను భద్రతా మండలివారు డచ్చివారి కిచ్చు గడువులపట్ల బ్రిటిషు ప్రతినిధికి లక్ష్యము లేనట్లు కనిపించుచున్నదనియు

బ్యాంకులపై రిజర్వుబ్యాంకుకు అజ్మాయిషీ అధికారం

బ్యాంకింగ్ బిల్లులో మరికొన్ని క్లాజులకు అధినివేశాసనసభామోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 దేశంలో ఉన్న బ్యాంకులనూ, వడ్డీ వ్యాపారాన్నీ తనిఖీచేసి అవసరసూచనలు చేసే అధికారాన్ని రిజర్వు బ్యాంకుకు ఇస్తూ భారతశాసనసభ నేడు బ్యాంకింగుబిల్లులోని క్లాజు ను ఆమోదించినది. బిల్లులోని అంశములనుండి కొన్ని బ్యాంకులను మినహాయించే అధికారం ప్రభుత్వమునకు ఉండవలెనని నిర్దేశిస్తున్న క్లాజుపై తీవ్రవాదోపవాదాలు జరిగి, చివరకు శాసనసభ ఆ అధికారాన్ని ప్రభుత్వానికి ఇచ్చుటకు అంగీకరించినది. బ్యాంకుల నిర్వాహకులు కావలెనని తప్పనిసరిలెక్కలను మూపించినా, తప్పనిసరి ప్రకటనలను చేసినా, వారికి విధించే శిక్షలను నిర్దేశించే క్లాజునుకూడా శాసనసభ ఆమోదించినది. బిల్లులో ఇంకా 2 క్లాజులు, 3 షెడ్యూలు ఆమోదం కావలసి ఉన్నవి.

బ్యాంకింగ్ బిల్లు 35 వ క్లాజు రిజర్వు బ్యాంకుకు బ్యాంకుల లెక్కలు, స్థితి తనిఖీచేసి అధికారాన్ని ఇస్తు రిజర్వు బ్యాంకు బ్యాంకుల స్థితి మీద సమర్పించిన నివేదికను బట్టి బ్యాంకులు డబ్బు దాచుకొన్నవారికి కష్టంగా పని చేస్తున్నట్లు ప్రభుత్వానికి తోస్తే, ఆ బ్యాంకుల వ్యాపారాలు ఆపుచేయ వచ్చునని ఈ క్లాజు నిర్దేశిస్తుంది దీని తరువాత క్లాజులపర రిజర్వుబ్యాంకు, ఇతర బ్యాంకులను తమ పని చేయకూడదని ఆజ్ఞాపించు అధికారము కలుగుతున్నది ఈ క్లాజులు రెండూ ఆమోదించబడినవి బ్యాంకులు తాత్కాలికంగా తమ డబ్బు పెల్లించలేకపోతే 6 నెలలవరకూ రుణాలు ఇచ్చే అధికారాన్ని కోర్టులకు ఇస్తూ క్లాజుకూడా ఆమోదించబడినది. అయితే, గడువు ఇవ్వటంవల్ల బ్యాంకులు మరింత చెల్లించగలవు అని రిజర్వుబ్యాంకు పరుస్తూ వ్రాసిన కాగితముకు కూడా ప్రభుత్వానికి గడువు విజ్ఞప్తితోపాటు లు చేసుకోవలెను. రిజర్వుబ్యాంకు ప్రత్యేకపత్రం లేకుండా కోర్టులు ఇవ్వవచ్చును కాని తరువాత బ్యాంకును సంప్రదించవలసి ఉంది. బ్యాంకులు తమ బాకీలను చెల్లించలేకపోయినా, లేక వాటిని కట్టి పెట్టించి రిజర్వుబ్యాంకు కోరినా, కోర్టులు బ్యాంకులను కట్టి పెట్టించుటకు అవకాశ క్లాజుకూడా ఆమోదించబడినది విధంగా వ్యాపారం కట్టి పెట్టించినప్పుడు రిజర్వుబ్యాంకునే లిక్విడేటర్‌గా నియమించవలెనని ఆ క్లాజు చెప్తున్నది

ఆ క్లాజును చర్చిస్తున్నప్పుడు, ఒక బ్యాంకు వ్యాపారం కట్టిపెట్టించవలసిన రిజర్వుబ్యాంకు కాక ఇతరులు కోరిన పరిస్థితులలో నియమించబడే లిక్విడేటర్‌కు ఇది అన్వయించదని నజీరుద్దీన్ అహమ్మద్ అనగా, ప్రతిసందర్భంలోనూ రిజర్వుబ్యాంకు లిక్విడేటర్‌గా ఉండటం అవసరపడదని ఆర్థికమంత్రి జవాబిచ్చెను తత్ లక్ష్మీకాంతమైత్రా, నజీరుద్దీన్ అహమ్మద్‌ను సమర్థించుచూ వ్యక్తులు అనులేని లిక్విడేటర్లుగా నియమించబడితే రాష్ట్రాలు అయిపోవటం జరుగుతుందని వారు పశ్చిమబెంగాల్‌లో ఒకబ్యాంకు లిక్విడేటరు విపరీతమైన జీతాలను తనకూ బంధువులకు తీసుకుని బ్యాంకు ధనమంతా వ్యయపరచటంతో తమకు రూపాయి 2 దమ్మిడీలు చొప్పునే వచ్చినదని ఉదాహరించెను రిజర్వుబ్యాంకు తన అధికారులనే లిక్విడేటర్లుగా నియమించని నజీరుద్దీన్‌గారు వాదిస్తున్నారనీ, బ్యాంకు తన ఉద్యోగులనే అవసరపు నియమించుటకు తగిన ఏర్పాట్లు చూడవలెననీ ఆర్థిక మంత్రి అన్నారు ఉద్యోగులను లిక్విడేటర్లుగా నియమించవలెనని సర్ హోమీమోడీ అన్నారు న్యాయవాదులను నియమించుట తప్పనిసరిగా అనిరి ఒకబ్యాంకు జాతీయీకరణ, బ్యాంకు షేర్‌హోల్డర్లు, డైరెక్టర్లు కలిసి రిజర్వుబ్యాంకునే లిక్విడేటర్‌గా నియమించవలెనని కోర్టువారికి విజ్ఞప్తి చేసుకోవచ్చునని ఆయన తెలియజేసెను

రాష్ట్రీయ బ్యాంకులకు అధికారం

అనంతరం, బ్యాంకింగ్ చట్టములోని కొన్ని అంశములనుండి కొన్ని కొన్ని బ్యాంకులు మినహాయించుటకు ప్రభుత్వానికి అధికారాన్ని ఇచ్చేబిల్లుపై చర్చ జరిగినది శామిక ధనసహాయ సంస్థలు, భూమి బ్యాంకులు, గృహనిర్మాణ ధనము సంస్థలు మొదలైనవాటిని కొన్ని అంశములనుండి మినహాయించవలసి వుంది కాని ఈ అధికారం ప్రభుత్వానికి అవసరమని ఆర్థికమంత్రి చెప్పెను కాజీరు కౌలకరీముద్దీన్, కృష్ణచంద్ర మొదలైన అనేకులు ప్రతిఘటించిరి బ్యాంకులను ఏమే అంశములలో మినహాయించవలెనని ప్రభుత్వము తమ పెట్టినదో వాటిని వేరే క్లాజులో స్పష్టముగా చెప్పవలెను కాని ఏమీ చెప్పకపోతే అటువంటి మినహాయింపు అధికారం ప్రభుత్వానికి ఇవ్వరాదని కృష్ణచంద్రశర్మ వాదించెను ఈ అంశమునే పండితమైత్రా బలపరచెను.

రోహిణీకుమార్ చౌధురీ మాట్లాడుచూ భూమి తనఖా బ్యాంకులు మొదలైనవాటిని రిజర్వుబ్యాంకు నిర్బంధానికి లోనుగాకుండుట మంచిదికాదనీ, అటువంటి మినహాయించుటకు ఇది అవసరమనీ, అయినప్పటికీ ప్రభుత్వ ఉద్దేశము స్పష్టముగా నుండవలెననీ అన్నాడు. ఝుంఝునూవాలా క్లాజును ప్రతిఘటించి, చెరకుకంట్రోలు చట్టంపట్ల మినహాయింపు అధికారాలను రాష్ట్ర ప్రభుత్వము దుర్వినియోగం చేసినట్లే ఈ అధికారాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేయవచ్చునని హెచ్చరించెను బి దాస్ మాట్లాడుతూ ప్రభుత్వం తన ఉద్దేశ్యాలను స్పష్టపరచవలెనని, ఈ మినహాయింపులను ఎట్టి పరిస్థితులలోనూ ఇంపీరియల్ బ్యాంకుకు ఇచ్చుట జరగదని ఆర్థికమంత్రి హామీ ఇచ్చుటో లేక క్లాజును తొలగించుటో చేయవలెనని అన్నాడు.

మొపలికంటి తిరుమలరావుగారు మాట్లాడుతూ రిజర్వుబ్యాంకుకు అన్ని అధికారాలను సెలెక్టుకమిటీ ఎందుకు ఇచ్చినదో అర్థం కావటంలేదని విమర్శించిరి. ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మ అయిన రిజర్వుబ్యాంకుకు అంతటి ఎస్తారాధికారాలను ఇవ్వటం ప్రజాస్వామిక సూత్రాలకు విరుద్ధమని ఆయన అనెను

మత్తయ్ జవాబు

ఆర్థికమంత్రి డా॥ మత్తయ్ క్లాజుపై చర్చకు సమాధానమిస్తూ ఈ కింది అంశములను వెల్లడించెను

"ప్రభుత్వానికి మినహాయింపు అధికారాలను ఇవ్వటం విషయమై శాసనసభలోనూ, సెలక్టుకమిటీలోను కూడా కొన్ని అనుమానాలు వచ్చినవి అయితే అటువంటి మినహాయింపు అధికారం ప్రభుత్వానికి అవసరమన్న సంగతి పాకిస్థాన్ నుండి పారిపోయివచ్చిన బ్యాంకులు స్పష్టం చేయగలవు ఆబ్యాంకులను మన చట్టములలో కొన్ని నిబంధనలనుండి మినహాయించకపోతే అవి నిలవలేవు ఏసంగతి ఎట్లాఉన్నా ప్రజలకు ప్రభుత్వంపట్ల విశ్వాసం ఉండటం అవసరం నేను మంత్రిపదవి ధర్మాలను నిర్వర్తించేటప్పుడు ఇతర ప్రాధాన్యతలలోనై, మినహాయింపు అధికారాన్ని ప్రజాక్షేమానికి విరుద్ధంగా ఉపయోగించే వీలుఉన్నదని అంగీకరిస్తాను అయినప్పటికీ కొన్ని అంశాలను అధికారుల నిర్ణయాలకు వదలకపోతే ప్రభుత్వం నడవదు" క్లాజు ఆమోదించబడినది

అనంతరం ఆర్థికమంత్రి "ఈ చట్టము కింద సంక్రమించే కర్తవ్యాలను నిర్వహించే ఉద్యోగులు మంచిదనుకునేవిధమైన పనులకు తరువాత నిందింపబడకూడదు" అని ఒక క్లాజును ప్రతిపాదించెను దీనికి బి దాస్ ప్రతిఘటిస్తూ రిజర్వుబ్యాంకు ఉద్యోగులకు ఈ క్లాజు అసలు అన్వయించకూడదనీ, రిజర్వుబ్యాంకు ఎన్నడూ దేశభక్తితో ప్రవర్తించలేదనీ, దానిదృష్టి ఎంతసేపటికీ లాభనష్టాలు చూసుకోవటమేనని ఉంటుందనీ విమర్శించెను దానికి ఆర్థికమంత్రి ఆక్షేపణ తెలుపగా, "మీరు అభ్యంతరం చెప్పవచ్చును కాని నేను చెప్పేదిమాత్రం నిజం రిజర్వుబ్యాంకు నాదేశానికి చిన్నమంత మేలయినా చేయలేదు దీనికి ముఖ్య కారణం తన ఏజంటుగా ఇంపీరియల్ బ్యాంకును నియమించటం" అని దాస్ సమాధానమిచ్చెను దీనికి ఆర్థికమంత్రి జవాబివ్వకపోగా సమావేశపు వ్యవధి ముగిసినది సభ రేపటికి వాయిదాపడినది

చర్చకుముందు కార్మికశాఖా మంత్రి జగ్జీవన్ రాం బొగ్గుగని కార్మిక సహాయనిధి చట్టమును సవరించుచూ ఒక బిల్లును ప్రవేశపెట్టెను కార్మికుల ఇళ్ళ విషయమై చూచు పథకంగా బోర్డే ఆప్రశ్నలు, ప్రసూతి గృహములు, శిశుసంరక్షణాలయములు మొదలైనవాటి విషయమై చూడవలెనని ఈ బిల్లు ప్రతిపాదిస్తున్నది

అఖిలభారత కాంగ్రెస్ సంఘ సమావేశం

బహుశః కడపలో జరుగవచ్చును

మద్రాసు, ఫిబ్రవరి 16 లోగడ కాంగ్రెసు కార్యకర్త సమావేశము ఏప్రియల్ చివరివారములో సుంటర్లులో జరుగునని ప్రకటింపబడింది, కాని అక్కడ టెంటు స్థలము లేనందున, ఆంధ్రరాష్ట్రకాంగ్రెస్ సంఘమువారు, సమావేశము వేరొక చోట యేర్పాటుచేయుటకు ఆలోచించుచున్నారు ఫిబ్రవరి 21 వ తేదిన మద్రాసులో జరుగనున్న రాష్ట్రకమిటీ సమావేశమునందు యీ విషయమును చర్చింతురు

బొంబాయి మద్రాసు సరాసరి రైల్వే లైనుమీదనున్న అనంతపూరు, అదోనీ, కడప-ఈ మూడు ప్రాంతములలో ఎచ్చటనో ఒకచోట యేర్పాటు చేయబడవచ్చును చక్రవర్తి నీతిసభ్యులై, ఎలెక్ట్రిక్ సప్లయ్, టెక్నికలాటికంటె కడపకు బాగున్నవి

ధాన్యాల ఎగుమతి దిగుమతులపై నిషేధం

హైదరాబాద్, ఫిబ్రవరి 15 సంస్థాన ప్రభుత్వంవారు రవాణా కంట్రోలు ఉత్తరువును సవరించుచు, సంస్థానంనుండి ధాన్యం, బియ్యం, గోధుమ, జవార్, కాయధాన్యాలు, యితర ఆహారధాన్యాలు, ఎగుమతి, దిగుమతి చేయరాదని నిషేధించిరి

మళ్లీ పటేల్ చెయ్యి చేసుకుంటేనే హైదరాబాద్ వ్యవహారాలపరిష్కారం

రామానందతీర్థ - జనార్దనరావ్ దేశాయ్ సంప్రతింపులలో ప్రతిష్టంభన ఏర్పడిన సూచన

హైదరాబాదు, ఫిబ్రవరి 17 సంస్థాన కాంగ్రెసులోని స్వామీజీ, దేశాయ్‌వర్గాల మధ్య ఏకీభావం కుదరు అవకాశాలు క్రమంగా సన్నగిలిపోవుచున్నట్లు కనుపించుచున్నది గత పది దినములనుండి రామానందతీర్థ, జనార్దనరావు దేశాయ్‌గార్లు ఢిల్లీ ఒడంబడికను అమలు జరుపుటను గురించి సంప్రదింపులు జరుపుచున్నప్పటికీ యింతవరకు ఏ ఒక్కవిషయం మీదకూడ ఒకనిర్ణయానికి రాలేకపోయినారు సర్దార్ వల్లభాయి పటేల్‌గారు తిరిగి జోక్యంచేసుకొన్నప్పుడే యీ రెండుపక్షములమధ్య ఏకీభావం కుదరగలదని స్థానిక కాంగ్రెసువర్గాలు అభిప్రాయపడుచున్నవి.

స్వామీజీ, దేశాయ్‌గార్లు నిన్నకూడ ఒక గంటసేపు సంప్రదింపులు జరిపిరి కాని ఏ విషయంమీద ఏకీభావం కుదరలేదని తెలియుచున్నది కిరిద్దరు సమావేశం కాబోవుచున్నదనికూడ తెలియుచున్నది అయితే యీ సమావేశతేదీ యింకా నిర్ణయంకాలేదు

ప్రాథమిక సభ్యులను చేర్పించు కార్యక్రమాన్ని నిలిపివేయుటను గురించిగాని, కార్యకర్త నిర్మాణమును గురించిగాని యింతవరకు ఏవిధమైన నిర్ణయము జరుగలేదు. పోటీపక్షంవారు సమపక్షం తరపున ప్రాథమిక సభ్యులను చేర్పించుటను యిప్పటికప్పుడే నిలిపివేసి, ఉభయులు ఆమోదించిన కొత్త సభ్యత్వపారమువచ్చువరకు స్వామీజీ పక్షంవారుకూడ అట్లు చేయవలెననుచున్నారు ప్రాథమికసభ్యులను చేర్పించు కార్యక్రమాన్ని తాము నిలుపుచేయ నవసరంలేదని, కొత్త సభ్యత్వ ఫారం వచ్చువరకు స్వామీజీగారిచే జారీచేసిన పాతాలమీద సభ్యులను చేర్పించుట కొనసాగవలెనని స్వామీజీ పక్షంవారు అనుచున్నారు

దేశాయ్‌గారు కార్యకర్త నిర్మాణానికి గాను ఒక్కొక్క పక్షమునుండి 8 చేర్లు చొప్పున 16 పేర్లను స్వామీజీకి సమర్పించినారని తెలియుచున్నది అయితే యీ విషయంమీదకూడ రెండుపక్షములకు సమాధానం కుదరలేదు

ఢిల్లీ ఒడంబడికప్రకారం కాంగ్రెస్‌లోని రెండుపక్షములు రద్దు అయినవి కాబట్టి స్వామీజీ కాంగ్రెస్ సంస్థ అగ్రస్థుని హోదాలో ప్రవర్తించరాదని దేశాయ్‌పక్షంవారనుచున్నారు ఆఒడంబడికలోనే తనపక్షం కాంగ్రెస్ సంస్థగా గుర్తింపబడినదనీ, దానిప్రకారం ప్రస్తుతమున్న కార్యవర్గమును కొద్దిగా సవరించుటమాత్రమే జరుగునుగాని, కొత్తగానిర్మించుట జరగదనీ స్వామీజీ అభిప్రాయపడుచున్నారు

పై విషయాలవలన రెండుపక్షముల మధ్య సమాధానం కుదిరే అవకాశాలు చాలమారుగా నన్నవి

రాజీనామా యిచ్చెదనని స్వామీజీ

జనార్దనరావు దేశాయ్‌తో సంప్రదింపుల సందర్భంలో నిన్న స్వామీ రామానందతీర్థగారు, అవసరమైతే అఖిల హైదరాబాద్ కాంగ్రెస్ సంఘానికి తన రాజీనామా సమర్పించెదనని చెప్పినట్లు తెలియుచున్నది ఢిల్లీ ఒడంబడిక అనంతరం అనగా ఫిబ్రవరి 8 తర్వాత పోటీ కాంగ్రెస్ ప్రతిపత్తిని విశద పరచవలసిందని స్వామి రామానంద తీర్థగారు, సర్దార్ పటేల్‌గారిని అడిగినట్లు తెలియుచున్నది అప్పటినుండి పోటీ సంఘం రద్దయి పోయినదనీ, చచ్చిపోయిన సంఘం తరపున సంప్రదింపులు జరుపుటకు ఎవ్వరికీ హక్కు లేదనీ స్వామీజీ వాదించుచున్నట్లు కనుపించుచున్నది ఇదే నిన్నటి సంప్రదింపులు భగ్నమగుటకు మూలకారణమని కూడ తెలియుచున్నది

ఏప్రిల్ 1 వతేదీన విశాల రాజస్థాన ఆవిర్భావం

ఒడంబడికపైసంస్థానాధీశులసంతకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 విశాలరాజస్థాన ఏప్రిల్ మొదటి వారములో నావిర్భవించునని తెలియుచున్నది, సంస్థానాధీశ్వరులు సంతకము చేయదగిన ఒడంబడిక సర్వరచన నేడు పూర్తియైనది. దానిపై యిప్పుడు ఢిల్లీలోనున్న సంస్థానాధీశ్వరులు సంతకములు పెట్టియున్నారు తక్కిన సంస్థానాధీశ్వరులు త్వరలో సంతకములు చేసెదరని తెలియుచున్నది.

బికనీర్ ఉదయపూరు సంస్థానాధీశ్వరులు చేసంతకములు పెట్టించుటకు ఇండియా ప్రభుత్వ సంస్థాన శాఖ సలహాదారుడు శ్రీ వి పి మేనన్‌గారు త్వరలో ఆ సంస్థానములకు వెళ్లును రాజోవు వారు ఆయన గ్వాలియర్, భోపాలు, హైదరాబాదు సంస్థానములకు కూడ వెళ్లును

విశాల రాజస్థాన్‌లో జయపూరు జోధపూరు జైసల్మీర్ బికనీరు, ప్రస్తుత రాజస్థానమండలి ఉదయపూర, కోటా, మండే మున్నగు పదిసంస్థానములు చేరియుండును. దాని వైశాల్యము 1,20,000 చదరపు మైళ్లు, జనాభా ఒకకోటి 20లక్షలకు మించి యుండును ఆదాయము 11 కోట్ల రూపాయలు

మత్స్యయూనియన భవిష్యత్తు విషయమై సంస్థానాధీశ్వరులును సంస్థాన శాఖ అధికారులును కలిసి చర్చలు సాగించెదరు ఆల్వార్, కరౌలీ సంస్థానములు ఉత్తరోత్తరా రాజస్థాన్ యూనియనులో చేరునని, భరతపూరు, ధోల్‌పూరులు సం॥ రా॥ ములలో చేరునని విశ్వసింపబడుచున్నది

పశ్చిమపుపక్షానికి రాజపుటానా కాంగ్రెస్ రాయబారము

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 రాజపుత్రస్థాన రాష్ట్రీయ కాంగ్రెస్ కమిటీ సభ్యులు నేడు సర్దార్ పటేల్ వద్దకు రాయబారము వెళ్లి మంచు స్థాపింపదలచుచున్న రాజస్థాన్ యూనియనులో అజ్మీరు మెర్వారా చేర్చవలెనని కోరిరి అజ్మీరు మెర్వారాను రాజస్థాన్ యూనియనులో చేర్చకుండుటకు ఇండియా ప్రభుత్వమువారు గావించిన నిర్ణయమును సర్దార్ పటేలు రాజపుతారుల కొరకపరచెను చేర్చుటవల్ల కలుగుయిబ్బందులను సర్దార్ రాయబారులకు వివరించి చెప్పిరి భరత్‌పూరు, ధోల్‌పూరు సంస్థాన ప్రజలు భారతయూనియన్‌లో లీనమై పోగోరినపుడు ఈరెండు సంస్థానములను భారతీయూనియనలో చేర్చవలసినదని సర్దార్ చెప్పిరి

ఇండియా ప్రభుత్వ విధానంపై డా॥ లోహియా విమర్శ

లక్నో, ఫిబ్రవరి 16 సోషలిస్టు నాయకుడగు డా॥ రామమనోహర లోహియా గారు ఒక ప్రకటనం గావించుచు విశాల రాజస్థాన్ నిర్మాణ సందర్భమున ఇండియా ప్రభుత్వమువారు ప్రజలవాంఛను నిరాదరించిరని చెప్పుచున్నారు బ్రహ్మాండమైన రాజస్థాను జీవము లేని బొందెగా నుండునని భూమిపైనున్న పరిహద్దులు తొలగించబడకను అని మానవుల వ్యవయములలో నుండనే యుండునని చెప్పుచున్నారు సంస్థానాధీశ్వరుల నిరంకుశత్వమును బలపడు నటుచున్నారు రాజస్థాన్ ఉద్యమ కమిటీ ఇండియా ప్రభుత్వమువారికి నివేదించిన ఏడు కోర్కెలను డా॥ లోహియాగారు సమర్థించుచున్నారు. విశాల రాజస్థాను యేర్పడిన 6మాసములలో పూర్తా సార్వజనిక వోటింగు హక్కుపై ఆధారపడు శాసనసభ నేర్పరుపవలెనని, ఎన్నికలు నిష్పాక్షికమైన సంస్థ యాజమాన్యమున జరుగవలెనని తమ కోర్కెలలో రాజస్థాన్ ఉద్యమ కమిటీవారు తెలుపుయుండిరి

ఆంధ్ర పేపర్ మిల్సు కేసు

చెన్నపట్నం, ఫిబ్రవరి 16 లిక్విడేషనులోనున్న ఆంధ్ర పేపర్ మిల్సుకు అమిల్లు చరాస్తిమీద ఆపుపెట్టు రూ 101172 వరకు డబ్బునిచ్చివట్టి యంత్రకుండియును కంపెనీ తాళాలు బుణదాతగా ప్రకటించవలెనని ఆయన తరఫున దాఖలైన దరఖాస్తు సక్రమమైనదిగా యీ దినము న్యా॥ పంచాపకేశశాస్త్రిగారు తీర్పు నొసగిరి పై కంపెనీ చరాస్తిమీద ఆపుపెట్టుడు కంపెనీకి రూ 101172 మొత్తమును అడ్వాన్సు చేసియుండిన కారణమున తనకు తాళాలు నందించిన చరాస్తిని తనకం చేయవలసినదని యితడు అఫీషియల్ లిక్విడేటరుకు దరఖాస్తు పెట్టగా అతడు దానిని నిరాకరించుటచేత యీ దరఖాస్తు యిప్పుడు హైకోర్టులో దాఖలుచేయబడెను న్యా॥ పంచాపకేశశాస్త్రిగారు దరఖాస్తుదారుని ఏకైకుడుగా కాకుండా తనఖా పెట్టుకొన్న బుణదాతగానే భావించవలసినదనే భావము ప్రకటిస్తూ దరఖాస్తు సక్రమమైనదిగా తీర్పునిచ్చిరి

దక్కన్ వాణిజ్యమండలి

అఖిలభారత వాణిజ్య మండలుల సమాఖ్య సభ్యత్వ ఎన్నికకు దక్కన్ వాణిజ్య మండలివారు ఎ ఎస్ కృష్ణస్వామిగారిని నామినేటు చేసిరి.

టెండరు నోటీసు

మచిలీపట్నం మ్యునిసిపాలిటి, మచిలీపట్నం

దిగువ తెలిపిన పనులు నెరవేర్చుటకు నిర్ణీత ఫారములో సీలు వేసిన టెండర్లు క్రింది సంతకమువారుచే 28-2-49 తేది సాయంత్రం 4 గంటవరకు మునిసిపల్ ఆఫీసులో తీసుకొనబడును రు 1-4-0 చెల్లించి మునిసిపల్ యింజనీర్ ఆఫీసు నుండి టెండరు డాక్యుమెంట్లు పొందచ్చును అయాపనికి యెదుట తెలిపిన టెండరు మొదటి డిపాజిటు మొత్తమునకు మునిసిపల్ మిస్‌లేయస్ రశీదును ప్రతి టెండరుతోను జతపరిచి పంపవలెను. నిర్ణీత ఫారములో మునిసిపల్ మిస్‌లేనియస్ రశీదుతో పంపు టెండర్లు వెంటనే నిరాకరింపబడును టెండరు 28-2-49 తేది సాయంత్రం 4-15 గంటలకు అప్పటికి హాజరుకాదలచిన టెండరుదారుల సమక్షమున కమిషనరుగారిచే తెరవబడును

పని పేరు	
1 పట్టణంతంటను ప్లాక్ ఫెంటెనులకు మరమ్మత్తులు (గమ్చు పని)	ఎస్టిమేటు మొత్తము రూ 3,697/- మొదటి డిపాజిటు రూ 185/-
2 పట్టణములో పందుల నీళ్ళతొట్లకు మరమ్మత్తులు	ఎస్టిమేటు మొత్తము రూ 1,413/- మొదటి డిపాజిటు రూ 70/-
3 హెడ్డు పర్యున్నలో స్లూయిస్ వాల్వ్స్ పిక్‌కు మరమ్మత్తులు	ఎస్టిమేటు మొత్తము రూ 780/- మొదటి డిపాజిటు రూ 40/-
4 పడమటి వైపు ప్రస్తుత మున్న కాంపౌండు గోడకు అడుగుభాగమున రక్షణగా (P int 1) కట్టుట	ఎస్టిమేటు మొత్తము రూ 664/- మొదటి డిపాజిటు రూ 33/-

పి. నాగభూషణం,
కమిషనరు.

బర్మాలోని భారతీయుల రక్షణ

కేంద్రశాసనసభలో ప్రధానమంత్రి నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 బర్మాలోని భారతీయులలో అత్యధిక సంఖ్యాకులు ప్రమాదప్రాంతాలనుండి తప్పించబడి సురక్షిత ప్రాంతాలకు చేర్చబడిరని ప్రధాని పండిత నెహ్రూ నేడు భారతశాసనసభలో ఆర్. కె. సిధ్వా వేసిన ప్రశ్నకు సమాధాన మిస్తూ తెలియజేసెను.

"బర్మాలోని భారతీయులను గూర్చి పూర్తి వివరాలు తెలియవు ప్రస్తుతం పోరాటం జరుగుతున్న ఇన్‌సైన్, హంతవాడి, పెగూ, ప్రోం, టౌంగూ, మౌల్మీన్, బాసైన్ మొదలైన 11 జిల్లాలలోనూ భారతీయులు ఉన్నారు వారు 7 లక్షలు ఉండవచ్చును. పోరాట ప్రాంతాలనుండి అధికసంఖ్యాకులు తరలింపబడిరి రంగూన్‌కు పశ్చిమదిక్కులో నున్న ఇన్‌సైన్‌వద్ద పెద్ద పోరాటం జరుగుతుండగా భారత రాయబారి శోక్యం కలిగించుకుని, అక్కడి భారతీయులను ఖాళీ చేసే నిమిత్తం తాత్కాలిక యుద్ధవిరమణ జరిపించి, 4 వేలమంది భారతీయులను సురక్షిత ప్రాంతాలకు చేర్పించెను" అని ఆయన వివరించెను

ఈవిషయమై వేయబడిన ఇతర ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన ఈకింది అంశములు తెలియజేసెను

"రంగూన్‌లో 2 లక్షల భారతీయులున్నట్లు అంచనా వేయబడినది రాజధానిలో శాంతిభద్రతలు సక్రమంగా ఉన్నట్లు వార్తలు వచ్చినవి విప్లవంవలన రంగూన్ చేరిన కాందిశీకులలో ఎక్కువమంది దేశానికి పంపమని భారత రాయబారిని కోరలేదు. కాని వారు కోరితే తగిన ఏర్పాట్లను చేయవలసినదిగా రాయబారికి ఉత్తరువు లివ్వబడినవి. బర్మా ప్రభుత్వం తీసుకొనబోయే ఆర్థిక చర్యల కారణంగా భారతీయులెవ్వరూ వచ్చివేయటంలేదు"

బర్మాభూమి జాతీయపు ప్రయత్నాలు

బర్మాలో భూమిని జాతీయంచేయు విషయమై అనంతశయనంగారి ప్రశ్నకు విదేశాంగశాఖా సహాయమంత్రి కేస్కర్ సమాధానమిస్తూ ఈ క్రింది అంశాలను తెలియజేసెను

"బర్మా భూమిచట్టంపై 1948 నవంబర్‌లో పరస్పర దృక్పథాలు వెలిబుచ్చబడినవి ఈ సందర్భంలో బర్మాలో భారతీయులకుగల భూములవిషయమై బర్మా ప్రభుత్వముతో చర్చించుటకు కాంగ్రెసు అధ్యక్షుడు డా॥ పట్టాభి నాయకత్వాన ఫిబ్రవరి 2 వ తేదీనే ఒక రాయబార వర్గం వెళ్లవలసినది కాని ఇప్పుడు బర్మా ప్రభుత్వం తనయావచ్చుకులతోనూ దేశంలో శాంతిభద్రతలు నెలకొల్పుటలో నిమగ్నమై, రాయబారమును ప్రస్తుతానికి విరమించుని కోరుటచే అది వాయిదాపడినది"

విదేశ రాయబారుల కార్యదర్శులు

బజేశ్వర్ ప్రసాద్ వేసిన ప్రశ్నకు ప్రధాని నెహ్రూ సమాధానమిస్తూ విదేశీయులలోఉన్న భారతీయ రాయబారుల కార్యదర్శులను భారత విదేశాంగ శాఖ నియమిస్తుందనీ, వారికి 300 నుండి 500 వరకు జీతము, విదేశాలలో ఉంటున్నందుకు ప్రత్యేక ఎలవెన్సులూ ఇవ్వబడతాయనీ తెలియజేసెను

"క్రూడాయిల్ (మట్టినూనె)కు ఇండియాలోనే శుద్ధిపరచుటకై యంత్రాలను స్థాపించుటకు గలఅవకాశాలను పరిశీలించుటకుగాను 1948 లో బ్రిటిష్, అమెరికన్ నూనెకంపెనీలు 6 గురు నిపుణులను పంపినవి. వారు పరిశీలనముగించుకుని జనవరి నెల మధ్యలో స్వదేశానికి వెళ్లిరి వారి నివేదికనుచూచినమీదట ఆకంపెనీలు భారత ప్రభుత్వమునకు యంత్రాల స్థాపనకుగల అవకాశములను తెలియజేయును." అని గనుక, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి గాడ్గిల్ నేడు శాసనసభలో ప్రకటించెను. వ్యాపారిత్వా పనిచేయించుటకు వీలుపెట్రోలుగనులు ఒక ఉత్తర అస్సాంలో నేవున్నవనీ, మనకు కావలసినదానిలో 10 వ వంతుకూడా ఉత్పత్తి చేయలేకపోతున్నామనీ ఆయన తెలియజేసెను

కాందిశీక సమస్య

తూర్పుపాకిస్థాన్ కాందిశీకుల పునరావాస విషయమై వేయబడిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రధాని నెహ్రూ ఈక్రింది విధముగా తెలియజేసెను

"కాందిశీకులు తూర్పుపాకిస్థాన్‌నుండి వచ్చినా, పశ్చిమపాకిస్థాన్‌నుండివచ్చినా పునరావాస సహాయంలో భేదం పాటించబడదు కాని తూర్పు పాకిస్థాన్‌నుండి కాందిశీకులు వచ్చుటను భారతప్రభుత్వం ప్రోత్సహించదు అక్కడినుండి వచ్చిన వారంతా తిరిగి వెళ్ళెదరని ప్రభుత్వం ఆశిస్తున్నది మిగిలినవారి బాధ్యతను ప్రభుత్వమే భరిస్తుంది"

అరుణచంద్రుహ వేసిన ప్రశ్నకు కాందిశీకమంత్రి శ్రీ నాథ్ సమాధానమిస్తూ ఈకింది వివరాలు తెలియజేసెను. "ఇంతవరకూ తూర్పుబెంగాల్ కాందిశీకుల కొరకు కోటి యాభైతొమ్మిదిలక్షలు ఖర్చు పెట్టబడినవి మార్చినెలాఖరుకు ఖర్చు 2 కోట్లు కాగలదు ఒకేం మొత్తంలోనూ కాందిశీక సహాయశాఖ డిసెంబర్ నాటికి 22 కోట్ల 13 లక్షలు ఖర్చుపెట్టబడినది"

"భారత ప్రభుత్వం నెలకొల్పనున్న ప్రథమ నాకానిర్మాణసంస్థకు నిర్వాహకులుగా ఎన్నకోబడినసంస్థ ప్రముఖులతో సంప్రదింపులు జరుగుతున్నవి త్వరలోనే నిర్మాణసంస్థ రిజిస్టరు కాగలదు దీని మూలధనం 10 కోట్లు అందులో 100 కి 51 వంతులు ప్రభుత్వము, 25 వంతును నిర్వాహకులు తీసుకొని మిగిలిన 24 వంతులను పెట్టుటకు ప్రజలకు అవకాశమివ్వబడును ప్రజలుపెట్టగా మిగిలినదానిని ప్రభుత్వమే పెట్టగలదు సంస్థ డైరెక్టర్లలో అధికసంఖ్యాకులు ప్రభుత్వ ప్రతినిధులే వుండగలరు ఈ సంస్థ సం॥కు మొత్తం లక్షటన్నుల బరువుగల నాకలను నిర్మించవలెనని సంకల్పించబడినది" అని వాణిజ్య మంత్రి కె సి నియోగి సభలో వెల్లడించెను.

అజాద్ కాశ్మీర్ ప్రభుత్వాధీనంలో ఉన్న భూభాగాలపరిపాలన

పరిశీలనకు ఒక ఉపసంఘ నియామకం: న్యూఢిల్లీలో సమితి మధ్యవర్తి సంఘ చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16. ఐక్యరాజ్యసమితి కాశ్మీర్ కమీషన్ యీఉదయం బరోడా భవనంలో సమావేశమై, అజాద్ కాశ్మీరు భూభాగంలో పరిపాలనా వ్యవహారములకు సంబంధించిన సమస్యలను పరిశీలించి వచ్చుటకుగాను ఒక ఉపసంఘమును నియోగించినది. కాశ్మీరు కమీషన్‌లోని బెల్జియం ప్రత్యామ్నాయ ప్రతినిధి హార్ అమెరికన్ ప్రతినిధి వర్గం తాలూకు వాల్టర్ పిన్‌క్లిడ్ యీ ఉపసంఘములో సభ్యులుగాను, రిచర్డ్ సైమండ్స్ ఉపసంఘ కార్యదర్శిగాను వ్యవహరింతురు

కాశ్మీర్ కమీషన్ అధ్యక్షుడు రాబర్ట్ పెకర్, కొలంబియా ప్రతినిధి ఆల్బ్రిడో లోజానో, నిన్న తాము భారత విదేశాంగ శాఖ ప్రధాన కార్యదర్శి సర్ గిరిజా శంకర్ బాజ్‌పాయ్‌తో జరిపిన సంభాషణ వైనం యీఉద

లిథోప్రింటింగ్

అగ్గిపెట్టెలు, సబ్బులు, స్నో, కాఫీ, సోడా, పరిమళద్రవ్యములు, మొదలగు వాటికి వలయు అన్నిరకముల కలర్ లేబిల్సును, సినిమాలకును, తదితర పరిశ్రమలకు వలయు వాల్ పోస్టర్సును, షో కార్డులను, లిథో ముద్రణ చేయుదుము.

ఈ క్రింది చిరునామాకు వ్రాసి వివరములు తెలిసికొనుడు

THE CORONATION LITHO WORKS,
P B No 2 SIVAKASI S I R
దయచేసి ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయుడు



ఆ జీర్ణమా?

మీరు తెలుసు
కొనవలసిన
దిదిగో



మీకు కావలసినది బిస్మాగ్

పొరలుగాను బిళ్ళలుగాను, అందరు కెమిస్టులవద్దను స్టోరులోను దొరకును

BISMAG

ఇండియాకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు
జాఫే మారర్సు & కో, లిమిటెడ్.,
బొంబాయి - కలకత్తా - ఢిల్లీ - మద్రాసు

గవోక్విన్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసీ రాజమండ్రి

కడపజిల్లా - రాయలసీమ మహాజనసభ

మార్చి 6న నందలూరులో సమావేశం

కడపజిల్లా, రాయలసీమ మహాజనసభ ఆహ్వానసంఘం అధ్యక్షు కార్యదర్శులు శ్రీయుతులు వి హనుమంతునాయుడు, పెంకటసుబ్బారెడ్డిగారలు యీ విధంగా ప్రకటించుచున్నారు -

రాయలసీమ ఆర్థికాభివృద్ధి సత్వరము జరిగినచేగాని యీ నాటి అహారపరిస్థితి, ముఖ్యంగా క్షామపీడితమైన రాయలసీమ జిల్లాలలో చక్కబడదని అనంతపురం బళ్లారిజిల్లాలలో జరిగిన మహాసభలద్వారా వెల్లడియైనది విధ పరిశ్రమలకు అవకాశంగల కడపజిల్లాలో ఆర్థికాభివృద్ధి ప్రణాళికలు, పంట్ల పరిశ్రమకు గల అవకాశాలను సత్వరమే వినియోగించుకొని అమలులో పెట్టవలసిన ప్రణాళికనుగూర్చి ఆలోచించవలసిన ఘనుడుమిది అందువల్ల జిల్లాలోని యీ అవకాశాలనుగూర్చి ప్రభుత్వానికి తెలియజేసి, వాటిని అమలులో పెట్టించి మనగైతాంగమును రక్షించుకోవలసిన బాధ్యత ప్రజాసేవకులపై గలదని వేరే చెప్పనవసరములేదు ప్రజాసేవకులందరు మార్చినెల 6వ తేదీ నందూరులో జరుపబడు రాయలసీమ మహాజన సభలో విశేషముగా పాల్గొనవలసిందిగా విజ్ఞాపన చేయుచున్నాము

కడపజిల్లా-రాయలసీమ
ఆర్థికాభివృద్ధి

అదేసమయములో కడప జిల్లా రాయలసీమ ఆర్థికాభివృద్ధి మహాసభగూడా జరుపబడును

ప్రస్తుతము మన ప్రభుత్వము ఆర్థికాభివృద్ధి ప్రణాళికలపట్ల అత్యంతశ్రద్ధ, పట్టుదల చూపవలసియున్నది ముఖ్యంగా క్షామపీడిత ప్రాంతమైన రాయలసీమలో మైనరు యిరిగేషను ప్రాజెక్టుల నిర్మాణము సత్వరంగా జరిపి రాయలసీమను క్షామపరిస్థితులనుండి తొలగించవలసిన బాధ్యత ప్రభుత్వముపై యెక్కువగా నున్నది. కడపజిల్లాలోని గండికోట ప్రాజెక్టు, కంచాలమ్మగండి ప్రాజెక్టు, బందివగడ్డ ప్రాజెక్టు, సగిలేరు ప్రాజెక్టు, పెన్నానదినుండి కురుగుంట్లపల్లె కాలువ, జెయ్యేటికి నందలూరునుండి ఎల్లంపేట రకు వరదలు ఆపుటకు జగతికట్ట, వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి సరఫరా, చెరువుల మరమ్మతులు, పంట్ల పరిశ్రమకుగల అవకాశాలు, ఖనిజ సంపదను వినియోగించుటకు పరిశ్రమలు, రోడ్ల నిర్మాణాభివృద్ధి, మొదలగు ఆర్థికాభివృద్ధి ప్రణాళికలనుగూర్చి చర్చించుటకు యీ మహాసభ జరుపబడుతున్నది

రామపాదసాగర ప్రాజెక్టు

జాతీయ సేవాసమితి తీర్మానం

మచిలీపట్నం, ఫిబ్రవరి 15 స్థానిక జాతీయ సేవాసమితి వారు మొన్న మధ్యాహ్నం సమావేశమై రామపాద సాగర ప్రాజెక్టును, దానికున్న అధిక అవసరము దృష్ట్యా అత్యధిక ప్రాధాన్య మొసంగి, అమలు చేయవలసిందని కేంద్ర ప్రభుత్వమును కోరుచు ఒక తీర్మానం చేసిరి మచిలీపట్నంనుండి కనీసం ఐదంతస్తుల వరకైన ఒక ఫ్లాట్ ఫారమును నడపవలసిందని ప్రభుత్వమును కోరుచు వేరొక తీర్మానం చేసిరి మచిలీపట్నంనుండి బంటుమిల్లి, నాగాయలంక, గుడివాడమార్గాల మీద పోవు బస్సులలో అధిక జనసమ్మర్దం లేకుండా తొలగించుటకు వెంటనే తీసుకోవలసిందని కృష్ణాబోర్డు ట్రాఫిక్కుబోర్డును కోరిరి కొన్ని కొన్ని సమయాలలో యీ బస్సులలో అసలు కంటె రెండు మూడు రెట్లు ఎక్కువమంది ప్రయాణికులను ఎక్కించుచున్నారని తెలియజేయబడెను ఈ మార్గాలలో పోవు బస్సుల సంఖ్యను పెంచవలసిందని కూడ కోరిరి

కొల్లేరు ప్రాంతపు కోళ్ళలో చేపలపట్టే హక్కు

ఏలూరు, ఫిబ్రవరి 10 కొల్లేరు ప్రాంతపు కోళ్ళంవాసులు, చెర్వులు మొదలైన వాటిలో చేపలపట్టుకొనే హక్కు విషయమై స్థానికముగా పరిశీలించిన గాని, న్యాయమగు నిర్ణయమునకు రాకలులేకుండగాన, ఆ ప్రకారము విచారణ, పరిశీలన జరిపి, ఆగస్టు 1వ తేదీలోగా నివేదిక పంపవలసినదిగా పశ్చిమగోదావరి జిల్లాకలెక్టరుగారినికోరుతూ ప్రభుత్వము వారు ఉత్తర్వులు జారీచేసిరి

గుడివాకలంక సమీపంలో ఉన్న 9 కోళ్ళవిషయంలో వానిని చాటుపర్రు ఆంధ్ర సహకారసంఘానికి, గుడివాకలంక

ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుకు రామకృష్ణరాజుగారి సూచన

ధార్ కమీషన్ అసోసియేట్ సభ్యుల స్థాయిగురించి వివరణ

ఏలూరు, ఫిబ్రవరి 12 "నూతనరాజ్యాంగముతోపాటు ఆంధ్రరాష్ట్రము నేర్పాటు చేయవలెనని, చెన్నపట్నములో కొంత భాగమునైనను దానికి రాజధానిగ ఇవ్వవలెనని నేను గట్టిగా సిఫార్సు చేసితిని అంతేకాక, ఆంధ్ర రాష్ట్రమును వెంటనే ఏర్పాటు చేయ వీలులేనిచో, పరిపాలనా సౌలభ్యముకొరకు చెన్న రాష్ట్రమును ఉత్తర, దక్షిణ చెన్న రాష్ట్రములుగ విభజించవలెనని నికరమైన పరిహారములను దరిమిలాను నిర్ణయించవచ్చునని కూడ సూచించితిని" అని లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ ఆర్ బి రామకృష్ణరాజుగారు ధార్ కమీషన్‌లో అసోసియేట్ సభ్యులుగ తాము చేసిన పనినిగురించి తెల్పుచు చెప్పిరి

ధార్ కమీషన్‌లో అసలు సభ్యులు, ధార్, పన్నాలాల్, జగత్ నారాయన్ ముగ్గురే మాబోటి వాళ్లము అసోసియేట్ సభ్యులము మాత్రమే విచారణ జరిపి, నివేదిక సమర్పింపవలసినవారు ఆ సభ్యులు ముగ్గురే అసోసియేట్ సభ్యులు ఏమీ తెలుపవలసిన అవశ్యకత కూడ లేదు కాని ఆంధ్ర ప్రాంతముతరపున ప్రత్యేకము ఒక నోట్ సమర్పించవలసిన అవశ్యకత వారు కనిపించి, ఆ ప్రకారము ఒకటి తయారు చేసి కమీషన్ అధ్యక్షుని కిచ్చితిని అందు కొయన చాల సంతోషించి, మిగతా అసోసియేట్ సభ్యులకు కూడ ఆ విషయము వ్రాసిఇవ్వమని కోరి పుచ్చుకొనెను నివేదికతో పాటు ఈ 'నోట్'లను కూడ ప్రచురించెదమని అప్పుడు ఆయన అనెను ఆ సభ్యులు, మేము ఆఖరు సారి నవంబరు 20 న సమావేశమయితిమి అప్పుడు యావద్విషయమూ, సమగ్రముగ చర్చించి, మా 'నోట్'లు ఇచ్చితిమి ఆ తర్వాతనే కమీషన్ నివేదిక వ్రాయబడినది అది ప్రచురించుముందు మాకు చూపలేదు రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుడు మా 'నోట్'లను ప్రచురించుట అనవసరమని భావించెను కాబోలు అవి ప్రచురితమవలేదు అని రాజుగారనిరి మీ రేమి సూచించి రనగా మొదట ఉదహరించిన అంశములు తాము సూచించినట్లు తెలిపిరి

కృతి సమర్పణము

వేటపాలెం, ఫిబ్రవరి 9 ఈ వూరి వాస్తవ్యులు విద్వాన్ బంట్లి సుబ్రహ్మణ్య కవిగారు ఈ నెల 6 న ఇచ్చట శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు పంతులుగారి అధ్యక్షతన, తాము రచించిన "వేమన" యను పద్య కావ్యమును, "తులసీదాసు" పట్టేసు, హరిజనులకు పగోదావరిజిల్లా కలెక్టరుగారు చేసిన పంపకం ఆమోదిస్తూ, శేషయ్యకోరుమాత్రం, చాటపర్రు అది ఆంధ్రులకయిస్తూ మార్పుచేయవలసిందనీ, మరో 3 చెర్వులుకూడా చాటుపర్రు అది ఆంధ్రుల కివ్వవలసిందిగా వ్రాసిన కలెక్టరుగారి చర్యను ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తరువుచేసెను (స్వ వి)

కృష్ణా జిల్లాబోర్డు బడ్జెటు అంచనాలు

మచిలీపట్నం, ఫిబ్రవరి 10 కృష్ణా జిల్లాబోర్డు 1948-49 రివైజ్డు ఎస్టిమేట్లు, 1949-50 సంవత్సరపు బడ్జెటు అంచనాలను బోర్డు స్పెషల్ ఆఫీసరు శ్రీ ఆర్ యస్ మలయప్పన్‌గారు నుంజారుచేసిరి బడ్జెటు అంచనాలలో ముఖ్య విశేషములు దిగువ తెలుపబడినది

కాపిటల్ ఖర్చులక్రింద రూ 12 48 లక్షలు, రహదార్లకు, రోడ్లకు, బ్రిడ్జీలకు, బిల్డింగులకు, రూ 8/-లక్షలు రోడ్లకు, బిల్డింగుల మరమ్మతులకు

సెకండరీవిద్య రూ 4 02 లక్షలు స్కూలు బిల్డింగులు, యితర కట్టడములకు రూ 6 25 జీతములకు, రూ 2 44 కరువు బత్తేములకు రూ 0 95 లక్షలు ఫర్నిచరు, సైన్సు సామానులు, లైబ్రరి పుస్తకాలకు నూజివీడులోని యన్ ఆర్ ఆర్ హైస్కూలు, వానపాములోని హైస్కూలును బోర్డు మేనేజమెంటులోనికి తీసుకొనవలసినది

జిల్లాలో 6 పెటర్నరీ సెంటర్లు స్థాపించుటకు, అదనముగా 6 గురు మంత్రసానులు, 6 గురు ఆయాలు, ఒక అడిషనల్ హెల్తు విజిటరును అప్పాయింటు చేయుటకు, దొండపాడు, గెడ్డిగూడెం గ్రామములో రూరల్ డిస్పెన్సరీలు స్థాపించుటకు ఖర్చు మంజూరు చేయుచున్నది

ప్రాథమికవిద్య, రూ 13 05 లక్షలు ప్రాథమికవిద్య ఖర్చుక్రింద మంజూరు చేయుచూ 500 లక్షలైన జనాభాకల్గిన 24 గ్రామాలలో నూతనముగా ప్రాథమిక పాఠశాలలు స్థాపించుటకు ఏర్పాటుచేయుచున్నది (స్వ వి)

అను నాటకమును పరమేశ్వరులకు కృతి సమర్పణము గావించిరి

కవిగారిని గుఱించి పండితి కర్ణవీర వాగీశ్వరరావుగారును, లేళ్ల సాంబశివరావుగారును ప్రస్తుతించిరి శ్రీ సారస్వత నికేతన గౌరవ గ్రంథ భాండాగారము సుబ్రహ్మణ్య కవిగారి భాషాసేవ, వారి విద్యార్థి దశనుండియు ఎట్లు అభివృద్ధి చెందుతున్నదియు వివరించి, కవిగారిని ఆశీర్వదించిరి సభాధ్యక్షులు కవి రచనల నుండి కొన్ని పద్యములను ఏరి, కవి ప్రతిభను చాటుటకు అవియే చక్కని నిదర్శనము లనియు కవిగారు ఇంకను ఎక్కువగ ఉత్తమ రచనలను ప్రచురించి భాషాసేవ చేయవలెనని కోరిక విని ఆశీర్వదించిరి

సన్మాన సంఘమువారు కవిగారికి, సభాధ్యక్షులకు ఖద్దరు శాలువలను సమర్పించిరి

'విద్యార్థులు సమ్మెలు చేయరాదు'

గుంటూరు, ఫిబ్రవరి 14 విద్యార్థులు ప్రభుత్వమునకు వ్యతిరేకముగ సమ్మెలు చేయరాదని, ఆంధ్రా మెట్రిక్ పరీక్షా పత్రాలను తెలుగులోనే ఇవ్వవలెనని విశ్వవిద్యాలయమును కోరుచు గుంటూరు జిల్లా విద్యార్థి కాంగ్రెస్ కార్యవర్గము వారు నిన్న అత్యవసర సమావేశములో తీర్మానించిరి

విజయనగరం మునిసిపల్ కాంగ్రెస్‌పార్టీ విభేదాలు

ఓబులరెడ్డిగారి ప్రయత్నంవలన పరిష్కారం

విజయవాడ, ఫిబ్రవరి 14. విజయనగరం మునిసిపల్ కాంగ్రెస్‌పార్టీ విభేదాలు పరిష్కరింపబడినవని రాష్ట్రకాంగ్రెస్ ద్వారా తెలియచున్నది ఈ విభేదాలు చాలకాలం కిందటనుండి వచ్చుచుండుటచే పురపాలకసంఘం సరిగా పని చేయుటలేదు విభేదాలవల్ల బడ్జెటుకూడ ఆమోదించబడలేదు, పురపాలకసంఘంలోని 32 సభ్యులలోను 19 మంది కాంగ్రెస్‌వారు ఇంతమంది ఉన్నప్పటికీ విభేదాలవల్ల ప్రతి సమావేశం గందరగోళంతో ముగియుచుండెడిది రాష్ట్రకాంగ్రెస్ వారు నియమించిన మునిసిపల్ పరిశీలన ఉపసంఘం కక్షికొలది ప్రయత్నించినప్పటికీ యీ విభేదాలను పరిష్కరించలేకపోయినది, ఫలితంగా రాష్ట్రకాంగ్రెస్‌కు దానిని రద్దుచేయుట మినహాగా గత్యంతరము లేకపోయినది అయినప్పటికీ రాష్ట్రకాంగ్రెస్ కార్యదర్శి ఓబులరెడ్డిగారు ఫిబ్రవరి 9 న విజయనగరంవెళ్లి పరిస్థితిని సానుకూలపరచుటకు చిరకరిసారిగా ప్రయత్నంచేసిరి ఓబులరెడ్డిగారి చాకచక్యం వలన పురపాలకసంఘంలోని కాంగ్రెస్ సభ్యులకు రాజీపడిరిరిది. కాన రాష్ట్రకాంగ్రెస్ తన నిర్ణయమును అమలు చేయకుండా ఆపుజేసినది

బళ్లారిజిల్లా పాఠశాలల వ్యాయామ విద్యా ప్రదర్శనాలు

ఆదోని మునిసిపల్ హైస్కూలునకు అగ్రతాంబూలం

బళ్ళారిజిల్లా పాఠశాలల క్రీడావ్యాయామ ప్రదర్శనాల పోటీ పంబెనుల పండ్రెండవ వార్షిక సమావేశం ఆదోని మునిసిపల్ హైస్కూలు క్రీడా రంగమందు ఫిబ్రవరి మూడు నాలుగవ తేదీలలో జరిగింది జిల్లాలోని 14 పాఠశాలలు, 225 మంది పోటీదార్లు ఇందులో పాల్గొన్నారు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎల్ బుల్లెయ్యగారు అధ్యక్షత వహించారు శ్రీమతి వరదాచారి సతీమణి బి ఏ బి టి గెలిచిన పోటీదార్లకు బహుమతులు పంచిపెట్టారు పోటీ ఏర్పాటు చేయబడిన 15 ఆటలలో 5ఆటలలో ఆదోని మునిసిపల్ హైస్కూలు, 5 ఆటలలో బళ్ళారివాల్లా హైస్కూలు, ఒక ఆటలో బళ్ళారి ముస్లిం హైస్కూలు, ఒక ఆటలో హోస్పేట హైస్కూలు, ఒక ఆటలో హువగలి బోర్డుహైస్కూల్, ఒకఆటలో కొట్టూరు బోర్డుహైస్కూలు, ఒక ఆటలో ఆదోని కన్నడ హైస్కూలు గెలిచాయి రిలే(అంచెల మీద పరుగెత్తుట)లో ఆదోని మునిసిపల్ హైస్కూలు పెద్దజట్టు, చిన్నజట్టు, అంతకన్న చిన్నజట్టు, ముగ్గురకు ప్రథమ బహుమానం వచ్చింది గ్రిగ్గ బహుమానం వాల్లాహైస్కూలు విద్యార్థి శరణ బసప్పగారికి, స్టాంబహుమానం, బళ్ళారి ముస్లిం హైస్కూల్ విద్యార్థి సి షేకుసాహెబు గారికిన్ని జాన్ యర్ల ప్రథమ బహుమానం బళ్ళారి మునిసిపల్ హైస్కూలు విద్యార్థి శ్రీ ఓబయ్యగారికిన్ని, ద్వితీయ బహుమానం శ్రీ కే సుందరేశ శాస్త్రిగారికిన్ని వచ్చాయి శ్రీ బుల్లెయ్యగారు తమ అధ్యక్షోపన్యాసములో, విద్యార్థులు వ్యాయామ విద్యలో ఇకోధికంగా కృషిచేసి భావి భారత జాతిని శక్తిమంతంగా చేయాలని ఉద్బోధించారు విద్వాన్ శ్రీ టి రామమూర్తి బి ఏ బి. ఇడి. గారిచే వందన సమర్పణతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది స్థానిక వణిక్ ప్రముఖులు శ్రీ వసంతరావుగారు అందరకు విందుచేసిరి

వ్యాయామ విద్యా వార్షికోత్సవము

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 10 తూర్పు గోదావరిజిల్లా వ్యాయామ విద్యా సంఘము వారి యాజమాన్యమున వ్యాయామ విద్యా వార్షికోత్సవము, గతవారమిచ్చట డాక్టర్ డి ఎస్ రాజుగారి అధ్యక్షతను జరిగెను. మొదటిరోజు ఉదయము దామెర్ల వెంకటరావుగారు స్వాగతోపన్యాసములో జేశీయమైన వ్యాయామము తిరిగి పునరుద్ధరించవలెనని చెప్పిరి

అధ్యక్షుడు ఉపన్యసించుచు, స్కూళ్ళలోను కాలేజీలలోను పిల్లల జబ్బులు కుదుర్చుటకు స్కూలు క్లినిక్కు ఉండవలెనని, గవర్నమెంటు సంస్థలు, లోకలుబోర్డులు, విద్యా సంస్థలను నడిపే పెద్దలు వ్యాయామ విద్యకు తగిన ప్రోత్సాహమివ్వవలెననిరి

ఎన్ జి రంగా అవినాశలింగం చెట్టిగారలు పంపిన సందేశములను కార్యదర్శి వి అప్పలరాజుగారు చదివిరి సాయంకాలము, శ్రీ బి అప్పారావుగారు అధ్యక్షతను ట్రెయినింగు కాలేజీ అవరణలో పట్టణములోని 31 మునిసిపలు ఎలిమెంటరీ స్కూళ్ళ విద్యార్థులు విద్యార్థినులు పలు విధములైన ఆటలు ఆడిరి రాజమండ్రి ఫిజికలు ఎడ్యుకేషను ఇన్స్పెక్టరు శ్రీ ఆర్ వి. సత్యనారాయణ రాజుగారు ఆటలను నడపిరి అనంతరము పిల్లలకు మిఠాయి పండ్లు పంచిపెట్టిరి ఇందుకు మునిసిపాలిటీవారు ఒసగిన విరాళము ఖర్చుపెట్టిరి

రెండవరోజు పొద్దున జి ఇ వి సత్యనారాయణ, ఎస్ వి సుబ్బారాయుడు, ఆర్ వి. సత్యనారాయణ రాజు, టి సుబ్బరామయ్య, బి రామచంద్రరావు, జె. వి కామేశ్వరరావుగార్లు "వ్యాయామ విద్య - జాతీయ పునరోద్ధారణ" అను విషయముపై మాట్లాడిరి చింతూరి వెంకటరావుగారు వ్రాసిన వ్యాసము డి చిన్న కృష్ణయ్యగారు చదివిరి మధ్యాహ్నము "నూత్న వ్యాయామ విద్యావిధానము దాని ప్రస్తుత అవశ్యకత - ఉపయోగము" ను గూర్చి పలువురు ఉపన్యసించిరి మద్రాసు ఫిజికలు ఎడ్యుకేషను చీఫ్ ఇన్స్పెక్టరు డా॥ జి ఎస్ అండ్రూస్‌గారు వ్రాసిపంపిన "స్కూళ్ళలోని వ్యాయామ విద్యా కార్యక్రమము ఫిజికలు ఎడ్యుకేషను రివైజ్డ్ సిలబసు" అను వ్యాసమును ఆర్ వి సత్యనారాయణ రాజుగారు చదివిరి

శిలబసులోని "ఆసనముల" ప్రాముఖ్యతనుగూర్చి విపులమైన చర్చ చేయబడెను సాయంకాలము మునిసిపల్ హైస్కూలు ఆవరణలో పట్టణములోని వివిధ విద్యా సంస్థలచే వివిధమైన వ్యాయామ ప్రదర్శనములు చేయబడెను

స్కూళ్ళలో, కాలేజీలలో మంచిఆటస్థలములు ఏర్పాటు చేయవలెనని, అట్లు ఏర్పాటు చేయని స్కూళ్ళకు అనుమతి యివ్వకూడదని, వ్యాయామవిద్య చెప్పెడి పంతుళ్ళకు తగిన జీతనములు యివ్వవలెనని పలు తీర్మానములు చేయబడెను

స్థానిక చుట్టల కార్మికుల సంఘమునకు అధ్యక్షుడుగ ఆకుల పాపారావు, ఉపాధ్యక్షుడుగ ఎస్ రామస్వామి, కార్యదర్శులుగ ఎన్ వి. రమణ, జక్కు సింహాచలము, కోశాధికారిగ పొన్నగంటి వీరయ్యగార్లు ఎన్నుకోబడిరి

పాత్స ఎస్టాబ్లిష్‌మెంటు ఆక్టు ప్రకారం చుట్టల కార్మికులకు వారమునకు ఒకరోజు జీతముతో సెలవు యివ్వవలెనని, అసిస్టెంటులేబరు ఇన్స్పెక్టరువద్దకు రాయబోరము పెట్టుటకు తీర్మానించిరి

మహమ్మద్ ప్రవక్త జన్మదినం

కర్నూలు, ఫిబ్రవరి 10 ఉస్మానియా కాలేజివిద్యార్థులు, అధ్యాపకులు మొన్న మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవమును జరిపిరి ప్రిన్సిపాల్ డాక్టరు సత్యనిధి అబ్దుల్ లతీఫ్‌గారు అధ్యక్షతవహించిరి మహమ్మద్ ప్రవక్తజీవితమునుగురించి, అతను ప్రపంచమునకుచేసిన సేవనుగురించి మజీద్ ఖాన్, మహమ్మద్ అలీ, జేకబ్ జోషి, అబ్దుల్ అజీజ్, ఏ రామకృష్ణారెడ్డి, గాలి నారాయణరావుగార్లు ఉపన్యసించిరి. అధ్యక్షుడు తన ఉపన్యాసములో ప్రపంచములో అందరు మహమ్మద్ నిజసందేశమును తెలుసుకొనియున్నచో యుద్ధములు వచ్చుటకు వీలులేదనిరి

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసువారు ఈజిల్లాలోని తాలూకా, పట్టణకాంగ్రెస్ కమిటీలకు యెన్నికలు జరుపవలసినదని ఉత్తరువుచేసినందున జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు వివిధ తాలూకాలకు యెన్నికల తేదీలను నిర్ణయించుచు మొన్న ఉత్తరువు జారీచేసెను

క్యాటలాగు ఉచితము! క్యాటలాగు ఉచితము!!

రంగూన్ ఒరిజినల్ వెంకటేశ డైమండ్లు
అండ్ బేబీ స్పెషల్ డైమండ్లు
కాంతికి ప్రసిద్ధమైనవి

అందరు మరాఫ్ వర్తకులవద్ద దొరకును.
ప్రొప్రయిటరు—పి. నంబినాయుడు,
మరాఫ్ మర్చెంటు, పెద్ద బజారు - తిరుచినాపల్లి.
N B — జాబులు ఇంగ్లీషులో మాత్రమే వ్రాయవలయును.

పసిపాపలకు
అతిశ్రేష్ఠమైన ఆహారము
సెలెక్ట్ బ్రాండ్
మీగడ పూర్తిగాడండే తీయటి గడ్డ పాలు
వాజాబా పితికి కేంద్రీకరింపబడ్డ సత్తువగల శుభ్రమైన ఆవుపాలు అని పూచీ నిస్తున్నాము

తయారుచేసినవారు
బెస్ట్ అండ్ కం. లిమిటెడ్ మదరాసు

అందరికీ
విమోచన
సోప్పు నుండి జలుబు నుండి

ఈ బాధలకు ఆ సోప్పు పరిష్కారమార్గము
తలనొప్పి - జలుబులు - ఇన్ఫ్లుయెంజా - నూరాల్జియా - సూరిటిస్ - నరముల నొప్పులు - మేహవాతం నొప్పి - గొంతునొప్పి - పంటినొప్పి మరియు నిద్రలేమి.

విమోచనను అందరూ కోరుతారు - అది దూరముగా ఉండేటట్లు కనుపడే కొన్ని సమయాలలో, వారు ఊహించే వాసన కంటె యెక్కువ సమీపంలోనేఅదిఉంటుంది ఎందుచేతనం టేనొప్పి నుండి, జబ్బులనుండి, శైత్యములనుండి విమోచన, ఇటువైనిస్సహ్యతుల్యముకాదు, వాస్తవమైనవిషయము 'ఆస్ప్రో' బిళ్లలుకొలది నిముషాలలోనేనొప్పిని శమనపరచును, జలుబులూ, ఫ్లూ విషయములోత్వరగాపనిచేసి, మీకుతిరిగిఆరోగ్యాన్ని చేకూరుస్తాయి.

'ఆ స్ప్రో'ను సంపాదించి ఆరోగ్యంగా ఉండండి!

'ఆస్ప్రో' కృత్రిమములైన వకలువస్తువులు బజారులో చాలా ఉన్నాయి, ఇవిమీకు మేలుకంటె కీడేఎక్కువగా చేస్తాయి కనుక దానికొరకు అడిగేటప్పుడు, అసలైన 'ఆస్ప్రో' మీకు దొరికేటట్లు చూచుకొనండి.

ప్రతిబిళ్లపైన 'ఆ స్ప్రో' అనేపేరు ఉండును

అ 1½ కు 3 బిళ్లలు గల సంచులలోను అ 15 లకు 30 బిళ్లలు గల అట్టపెట్టెలలోను అమ్మబడుతున్నది.

ఆ స్ప్రో పెంటన పనిచేస్తుంది, నిరపాయకరమైనది ప్రయోజనకారి

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర

అమ్మకము

నాణ్యమైన ఆస్ట్రేలియన్ దాగలి (Anvils) ప్రత్యేకంగా హై కార్బన్ స్టీల్‌తో పోతపోసి తయారైనవి ఎలక్ట్రికల్‌గా తీర్చబడినవి పైభాగము నున్నగా ఫినిష్ చేయబడినవి రెడీ స్టాకులనుండి దొంకోడు. వివరములకు

BOMBAY ENGINEERING WORKS,
8, Sunkurama Chetti Street,
G T Madras
Gram "Dependable" ఫోన్ 8375.

పుస్తకములు

శబ్దార్థ దీపిక - రు 4-0-0
(8x2 పుటలు గల తెలుగు పాకెట్ డిక్షనరీ.)
సుభాషిత రత్నాకరము రు 1-0-0
(చక్కని టీకతో 200 పుటలుగల గ్రంథము)
- న్యాయములు & జాతీయములు -
(220 పుటలు (వివరణములతో) రు 1-8-0)
ము. వెం శాస్త్రి & సన్సు, రాజమండ్రి

కావలెను

మామేలు తరగతి హెయిర్ కటింగ్ మెషినులు ప్రతి పట్టణములోను, నగరములోను అమ్ముటకు ఏజంట్లు కావలెను కాంట్రాక్టులకు, ఏజన్సీ హక్కులకు వ్రాయుడు
WILLINGTON TRADING Co,
11/42, Gwaltoli, Kanpur (U P)

కావలెను

పిల్లలకు చదువు చెప్పుటకై అనుభవముగల ఉపాధ్యాయుడు కావలయును ట్రయినింగు పొంది, హిందీ తెలిసిన వారయినచో మంచిది కోరే కనీస వేతనము తెలుపుచూ క్రింది చిరునామాకు వ్రాయుడు
జమీందారు, ముక్త్యాల (పోస్టు) కృష్ణా జి॥

టెండరు నోటీసు

మద్రాసు గవర్నమెంటు
ఎలెక్ట్రిసిటి డిపార్టుమెంటు

నిడదవోలు పెట్రోలు స్టేషన్ వద్ద (నిడదవోలు రైల్వే స్టేషన్‌నుండి సుమారు 1½ మైళ్లు) శిబ్బంది నివాసములు కట్టుటకు ఈ ఆఫీసులో 15-3-1949 తేది సాయంత్రము 3 గంటలలోగా చేరులాగున సీలు వేసిన కవరుగల టెండర్లు దిగువ సంతకముదారుచే తీసుకొనబడును.

టెండరు సెట్లు, సెట్టు 1-కి రు 10/-ల వంతునయున్నూ, మొత్తముల షెడ్యూలు సెట్టు 1-కి రు 2/-ల వంతునయున్నూ నగదు చెల్లించి దిగువ తెలిపిన ఆఫీసులలో పొందవచ్చును. (1) దిగువ సంతకముదారు (2) సూపరింటెండింగ్ యింజనీరు, ఆంధ్ర పవర్ సిస్టం, విజయవాడ (3) ఎగ్జిక్యూటివ్ యింజనీరు, ట్రాన్సమిషన్ లైన్ కన్‌స్ట్రక్షన్ డివిజన్, ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు, ఏలూరు.

డిపాజిట్ రెంటల్ ఫారములో సకాలమున పంపని టెండర్లు విచారింపబడవు

సూపరింటెండింగ్ యింజనీర్, మాచ్‌ఖండ్ హైడ్రో-ఎలెక్ట్రిక్ స్కీం
మాచ్‌ఖండ్ పోస్టు (వయా) జయపూర్
ఒరిస్సా

నోటీసు

బెంగుళూరు డివిజన్ డి॥ జడ్జి కోర్టు

మి.సి లేనియస్ కేసు నెం 120 ఆఫ్ 1948-49

పిటీషనరు శ్రీ శివకుమారస్వామిగారు ఆఫ్ సిద్ధగంగమఠం, క్యాతసంద్ర, తుంకూర్

రెస్పాండెంట్లు (1) బి నంజప్ప, (2) గౌరప్ప

ఇందుకు సంబంధించినవారికి తెలియ పరచునదేమనగా, హిందూపూరులోని లేటు శ్రీ కోలాల్ గురునంజప్పగారిచే తన పేరను, కూతుళ్ల పేరను, కొడుకులపేరను విడివిడిగా, బెంగుళూరు, స్టేట్ హుజూర్ రిజిస్ట్రీలో డిపాజిటు చేసిన మొత్తములు అనగా రు 1,08,250/-లు తీసికొనుటకు, సక్సెషన్ సర్టిఫికేటు మంజూరు చేయ లనియడిగా కోరుచు, పైన తెలిపిన పిటిషనరు దరఖాస్తును దాఖలు చేసియున్నాడ

ఈ దరఖాస్తు విచారణకు కోర్టువారు 7-2-49 తేదీ నిర్ణయించినారు

బెంగుళూరు, స్టేట్ హుజూర్ రిజిస్ట్రీలోని ఫిక్సెడ్ డిపాజిట్ మొత్తముల షెడ్యూలు

కోలాల్ సురనంజప్ప & పార్వతిమ్మ	రు 10,000
కోలాల్ సురనంజప్ప & గౌరమ్మ	రు 21,100
కోలాల్ సురనంజప్ప & సురుబాయమ్మ	రు 21,100
కోలాల్ సురనంజప్ప & నంజుండప్ప	రు 52,700
కోలాల్ సురనంజప్ప & సురుసిద్దప్ప	రు 52,700

బెంగుళూరు 7-2-49 } (సం) జి ముద్దప్ప, పిటిషనరు తరఫున అడ్వకేట్

సహకారసంస్థలు వేపల కుపయోగపడాలి

మంత్రి చంద్రమౌళిగారి ఉపన్యాసములు

హుస్నాపేట, ఫిబ్రవరి 10 మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు గత వారం స్థానిక కో-ఆపరేటివ్ టౌన్ బాంకు భవన శంకుస్థాపన గావించిరి ఆ సందర్భమున సమర్పింపబడిన సన్మానపత్రములకు సమాధాన మొసంగుచూ, సహకారసంస్థు లేదల ఉపయోగార్థము ఉద్దేశించబడినవని కాని యింతవరకు అవి బీదలకు ఉపయోగకరముగా లేవని, వారికి స్వంతబాధ్యతపై అప్పులు దొరకులాగున కార్యకర్తలు చేసినచో ప్రయోజనకరముగా నుండునని పిమ్మట మంత్రిగారు, ప్రభుత్వ బాలికా మాధ్యమిక పాఠశాల భవనమును మునిసిపల్ భవనములను చూచిరి

బళ్లారి

స్థానికసంస్థల మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు ఈ నెల 18 న ఇచ్చటికి వచ్చినప్పుడు స్థానిక ప్రాథమిక సహకారసంఘావరణలో రాష్ట్రపతి డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారి చిత్రపటమును ఆవిష్కరించిరి ఆ సందర్భమున ప్రసంగించుచు, డాక్టరుగారు గాంధీజీకి సార్థకశిష్యుడని ప్రశంసించిరి ఈ సందర్భపు సభకు డాక్టరు సురుమూర్తిగారు అధ్యక్షత వహించిరి సంఘాధ్యక్షుడు డి హెచ్ రాఘవేంద్రరావుగారు మంత్రిగారికి స్వాగతమిచ్చిరి. అనంతరం మంత్రిగారు లాలాతోటిలో జైనులబట్టల కొట్లకు శంకుస్థాపన చేసిరి భీమరాజ్ చంపాలాల్, కుందన్‌మల్ జైన్ గారు స్వాగత మిచ్చిరి సర్కిల్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకోబరావు, కరూరు నరసింహశాస్త్రిగార్ల విజ్ఞాపన, మంత్రిగారి సూచనపై జైన సంఘమువారు స్థానిక కళాశాల నిధికి రూ 12,000/- లు విరాళ మిచ్చిరి

తర్వాత మంత్రిగారు కలెక్టరు బంగళా సమీపములోని 18 ఎకరాలలో కట్టబడున్న ఒక వాడకు శంకుస్థాపన చేసిరి భవన నిర్మాణ సహకార సంఘాధ్యక్షుడు కె పాపాశాస్త్రిగారు స్వాగత మిచ్చిరి సెంట్రల్ స్టోర్సులో అల్పాహార విందు అనంతరము మంత్రిగారు హుస్నాపేట జిల్లిరి

హిందూపురం

మంత్రి శ్రీ కె చంద్రమౌళిగారు ఫిబ్రవరి 2-న ఇచ్చటికి వచ్చిరి కల్లూరి సుబ్బారావు, పప్పూరి రామాచార్యులు గార్లు వారితో వచ్చిరి

ఉదయము బైపాని అనుయ్య మాతా శిశు సంరక్షణాలయమును శ్రీకల్లూరి సుబ్బారావుగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో పురపాలకసంఘమువారు, పురపాలక సంఘ ఉద్యోగస్థులు, శిశు సంరక్షణాలయ ధర్మకర్తలు బైపాని సూర్యనారాయణయ్యగారు, రజకసంఘమువారలు మంత్రిగారికి విన్నపత్రములు సమర్పించిరి

మంత్రి సమాధాన మిచ్చుచు ఇచ్చట పురపాలకసంఘము గీర్వడి 29 సం॥ అయినప్పటికిని చక్కనిబాటలు, మురికి కాలువలు లేకుండుట శోచనీయమని, ఇప్పుడు నీటికొళాయిలు వేయవలయునన్న అధిక ద్రవ్యము యితర దేశములకు యియ్యవలసి యుండును కావున సామగ్రి మనదేశమునకే దొరకునంతవరకు నా ప్రణాళికను ఆపుట మంచిదనిరి పురపాలక సంఘమునకు ద్రవ్యము లోటయినప్పుడు ప్రజలు యెక్కువ పన్నులయిచ్చి సహాయపడవలయునని కోరిరి ఉద్యోగస్థులు ప్రస్తుత వేతనములకోసే తృప్తిపొంది పని చేయవలయునని రి

తరువాత బైపాని సూర్యనారాయణయ్యగారు తమ తండ్రిగారి పేరిట కట్టించి, పురపాలక సంఘమునకు ఒప్పగించిన మాతా శిశు సంరక్షణాలయమునకు ప్రారంభోత్సవము చేసిరి, చెర్మన్ కట్టా వంకటశేషయ్యగారి సందర్శనములతో సభ ముగిసెను

పిమ్మట చంద్రమౌళిగారు కల్లూరునకు వెళ్ళి జైహింద్ రామచంద్ర గ్రంథ పరనాలయమునకు ప్రారంభోత్సవము కావించి అచ్చటనుండి లేపాక్షి వెళ్ళి అచ్చట కంచి పురుడు పెంట్రలు స్కూలులో పప్పూరు రామాచార్యులు గారి అధ్యక్షతను గ్రామ పంచాయితీలు, సహకార సంఘముల మహాసభలో చంద్రమౌళిగారికి ఒక మెమొరాండమును సమర్పించిరి దానికి వారు ఉచిత రీతిని ప్రత్యుత్తరమిచ్చిరి

మధ్యాహ్నము మంత్రిగారు స్థానిక కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు రజతోత్సవమునకు అధ్యక్షత వహించిరి పప్పూరి రామాచార్యులగారు పతాకోత్సవము కావించిరి బ్యాంకు అధ్యక్షుడు టి జయకీర్తిగారు చంద్రమౌళిగారికి స్వాగత పత్రము సమర్పించుచు సహకార సంఘములయందు ప్రభుత్వపు ఆధిపత్యము తగదని కోరిరి కల్లూరు సుబ్బారావుగారు మహాత్మాగాంధీ, పండిత జవహరులాల్ నెహ్రూ, ఆజాద్, టి జయకీర్తిగార్ల చిత్రపటములను ఆవిష్కరించిరి బ్యాంకు కార్యదర్శి జి భీమశాస్త్రులవారు నివేదికను చదివిరి

నీలం సంజీవరెడ్డి, పంతి భీమయ్య, రామకృష్ణస్వామిగార్లు సహకార సంఘముల ఆవశ్యకతను గురించి మాట్లాడిరి

మంత్రిగారు అధ్యక్షోపన్యాసంలో ప్రజలకు కావలసిన వస్తువులన్నిటిని సహకార సంఘములద్వారా ఉత్పత్తిచేయుటకు కృషి చేయవలెనని, సహకార బ్యాంకులు కేవలము వడ్డీ వ్యాపారమునే ప్రధానముగా నంచుకొనక బీదల ఆర్థిక అభివృద్ధికి పాటుపడవలెనని నుడివిరి ప్రభుత్వమువారు సాధ్యమైనంతవరకు సహకార సంఘములయందు జోక్యము కలుగజేసికొనరనిరి గౌరా శ్రీరాములువారి వందనములతో సభ ముగిసెను

సాయంకాలము కల్లూరు సుబ్బారావుగారి అధ్యక్షతను జరిగిన బైపాని సహకార సంఘసమావేశములో శ్రీ చంద్రమౌళిగారికి స్వాగతపత్రము, వినతిపత్రము సమర్పించబడెను పెన్నారుకుముద్వతి ప్రాజెక్టును త్వరగా నిర్మింపవలయునని, చెరుకుగానుగు లైసెన్సు రుసుమును రద్దుపరచవలయునని కోరబడెను. మంత్రిగారు సమాధానము నిచ్చుచు, పెన్నారుకుముద్వతి ప్రాజెక్టునకు ఈ నెల 20 వ తేదీన శంకుస్థాపనము కావింపబడునని, చెరుకు వ్యాపారవస్తువుగా నుండుటవలన దానిపై లైసెన్సు రుసుము రద్దుపరచ వీలులేదని తెలిపిరి. బైపాని సూర్యనారాయణయ్యగారి వందనములతో సభ ముగిసెను

వేముల కూర్మయ్యగారి పర్యటన

ఆదోని మంత్రి శ్రీ వేముల కూర్మయ్యగారు ఈ నెల ఆరంభములో ఈ ప్రాంతముల పర్యటనచేసిరి 2 వ తేదీన ఇచ్చటికి వచ్చినప్పుడు జిల్లా కాంగ్రెసు అధ్యక్షు కార్యదర్శులు టి, జి తిమ్మయ్య, హెచ్ వెంకటేశ్వరరావు మంత్రిగారికి స్వాగతమిచ్చిరి భోజనానంతరం మంత్రిగారు ఎమ్మిగనూరు వెళ్లుచు కడిమెట్ల అటవీ పంచాయతీప్రాంతము దర్శించిరి గుడికల్లు గ్రామంలో బహిరంగసభలో పుపన్యసించిరి హరిజనులు ఇబ్బందులునిని అటవీశాఖవారి చర్యలను విమర్శించి ఆదోనిలో ఆశాఖవారితో సంప్రదించి పరిస్థితులు చక్కదిద్దెదనని చెప్పిరి

ఎమ్మిగనూరులో శ్రీ ఎం సోమప్పగారు మంత్రిగారి గౌరవార్థము విందు చేసిరి వరిజనసభలో సోమప్పగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో హరిజనులకు కర్తవ్యాలు, చేసిన పేదలైన హరిజన విద్యార్థులకు, ఇతర విద్యార్థులకును సోమప్పగారు సుమారు 200 మంది మూడు వేల రూపాయల విలువగల గుడ్డలను మంత్రిగారి యెదుట దానమిచ్చిరి, తరువాత సోమప్పగారు మంత్రిగారికి చేసిన తమ వారివాడ చూపించిరి

మంత్రిగారు సాయంత్రం కోవెగిల్లిరి అచ్చట గోవిందదాసుగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో ఉపన్యసించిరి కే ఎల్. ఎన్ సోమయాజులుగారు మంత్రిగారిని సభికులకు పరిచయము చేసిరి. హరిజనులు స్వాగత పద్యములను చదివిరి

రాత్రి ఆదోనివచ్చి హరిజనవాడలో జరిగిన సభలో పాల్గొనిరి హరిజనులు తమ ఇబ్బందులను విన్నవించుకొనిరి మంత్రిగారు కమీషనరుగారితోను, చేర్మన్‌గారితోను సంప్రతించెదనని చెప్పిరి

మర్నాడు స్థానిక హరిజన వసతిగృహమును దర్శించిరి ఇంతకుపూర్వముఫౌవర్ వీకు వార్డన్‌గారి ఆహ్వానముపై రోమన్ కాథలిక్ చర్చిని దర్శించిరి అచ్చట బాలికల విన్యాసము తో జాతీయపతాక ప్రతిష్ఠ జరిపిరి వారిచ్చిన వినతిపత్రము నందుకొని వారిని ప్రశంసించిరి

తరువాత ఆలూరు కురుకుంద, ముద్దనగిరి హోళగుంది గ్రామములకువెళ్లి హరిజనుల ఇబ్బందులు తెలిసికొనిరి (స్వ వి)

గుంటూరు జిల్లా రాజకీయబాధితులకు సూచన

గుంటూరు, ఫిబ్రవరి 14 ఈ జిల్లాలో ఘాతులకారకు దరఖాస్తులు పెట్టకున్న రాజకీయబాధితులు విషయమై గృహపరమ బాగ్యత ప్రభుత్వమువారు జిల్లాకాంగ్రెసు సంఘమునకు అప్పగించియున్నారని, జిల్లా కలెక్టరుగారు పంపిన దరఖాస్తు దారుల జాబితాలోని ముఖ్యమైనవి మాత్రమే పరిశీలించి కలెక్టరుగారికి పంపవలయునని, యింతకుమించి జిల్లా కాంగ్రెస్ కార్యాలయమునకు ఎవరికి సమాచారము తెలియజేయనివారు వెంటనే వారు ఏ ఉద్యమములో, ఏ కోర్టులో, ఏ జైలులో ఎంతకాలము శిక్ష అనుభవించినది ఎంత జరిమానా చెల్లించినదీ వివరముగ వ్రాసి, ఆయాతాలూకా కాంగ్రెసు అధ్యక్షి కార్యదర్శులలో నొకరిచేతగాని, ప్రముఖ కాంగ్రెసు నాయకులచేతగాని సంతకాలు చేయించి తమకు యీనెల 19,20 తేదీలలో గుంటూరులోగాని, 21,22 లలో తెనాలిలోగాని, 23 వీరాలలోగాని అందజేయవలెనని జిల్లాకాంగ్రెస్ కార్యదర్శి బాచిన సుబ్బారావుగారు వ్రాసిరి

కరాచీ యందలి మహాత్ముని శిలా విగ్రహము

పూలమాల వేయనీయక పోయిన వార్త నిజమే

కాశీ, ఫిబ్రవరి 15 జనవరి 30 తేదీన కరాచీయందలి మహాత్ముని శిలావిగ్రహముపై పూలమాల వేయుటకు పాకిస్థాను ప్రభుత్వము తనకు అనుమతి నిరాకరించెనని ఇండియన్ పత్రికలు ప్రచురించిన వార్త నిజమేనని భాగల్‌పూరులో ఒక ఇంటర్‌వ్యూలో శ్రీ ప్రకాశ్‌గారు చెప్పిరి కరాచీ మహాబీర్ దేవాలయములో కొన్నాళ్లకు పూర్వము సంక్షోభము జరిగియుండుటచేత, గాంధి శిలావిగ్రహముపై పూలమాల వేయు తన ఉద్దేశ్యమును పాకిస్థాన్ ప్రభుత్వమునకు తెలుపుట ఉచితమని తలచి జనవరి 28 తేదీన తాను అనుమతికై వారికి వ్రాసెనని, వారు నిరాకరించిరని శ్రీ ప్రకాశ్‌గారనిరి

'ఒక సంవత్సరంపాటు నేను ఆసాంఘగవర్నరు ఉద్యోగమును నిర్వహించి ప్రభుత్వోద్యోగములనుండి విరమించుకొనెదను తిరిగి న్యాయవాదివృత్తిన లంబించి గోరుచున్నాను' అని ఆయన చెప్పెను (యు ప్రె)

గాంధీజీ సంస్మరణ దినం

విజయవాడ, ఫిబ్రవరి 14 మహాత్మా గాంధీ చితాభస్మము పుణ్యనదులలో కలుపబడిన పవిత్రదినమగు యీనెల 12 న స్థానిక శివాలయం డివిజన్ కాంగ్రెసు కమిటీవారు శివాలయములో అభిషేకము, పూజలు, ప్రార్థనలు జరిపించిరి పిమ్మట గాంధీజీ ఛాయాపటమును యేనుగపై ఊరేగింపబడెను మధ్యాహ్నము రాజేంద్ర సేవాదళ కార్యాలయమునద్ద నిర్మింపబడిన పందిరిలో 70 కుటేల బీదలకు అన్నదానము గావింపబడెను సాయంత్రం నూలువడుకుపోటీలో వంకసూరిశాస్త్రి, పసుచూరి వెంకటాత్మం, గడ్డిపాటి వంకట కృష్ణయ్య, పుట్రుంట రాజేశ్వరరావు, షేక్ మీరాసాహెబు, దొడ్డి లక్ష్మీదేవి, చింతా సీతామహాలక్ష్మమ్మగార్లమున్నగు వారు పాల్గొనిరి అఖిలభారత చరఖా సంఘ ఆంధ్రశాఖ కార్యదర్శి మలెమూడి కోదండరామస్వామి, పుపనిషద్దేవి, తాడేపల్లి వేణుగోపాలరావుగార్లు జడ్జీలుగావుండి, మొదటిస్థానములుపొందిన వారికిచ్చుటకు కమిటీవారు యేర్పాటు చేసిన అయిదు ఎలుమతులను ఇచ్చిరి. గాంధీ, నెహ్రూ, సేతాత్ మున్నగు నాయకుల తైల చిత్రములు తయారు చేసిన ద్రోణాదుల బాబూరావుగారికి సేవాదళమువారు సంతోషప్పు బహూకరించిరి పిమ్మట తాడేపల్లి కోణుగోపాలరావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగెను. యెర్నేని సుబ్రహ్మణ్యం, వల్లెమూడి కోదండరామస్వామి, పుపనిషద్దేవి, పొమునుపాటి వెంకటనాగసూమణం, పంకా సూరిశాస్త్రిగార్లు మొదలగు కాంగ్రెసునాయకులు ఉపన్యసించిరి ఆలపాటి రాధాకృష్ణమూర్తిగారి వందనములతో సభ ముగిసెను

పశ్చిమ కృష్ణాలో 250 గాంధీ విగ్రహాలు

విజయవాడ, ఫిబ్రవరి 14 గాంధీజీ హత్య చేయబడినప్పటినుండి యింతవరకు పశ్చిమ కృష్ణాజిల్లాలో 250కి తక్కువ కాకుండా గాంధీజీ విగ్రహములు ప్రతిష్ఠింపబడియుండవచ్చునని అంచనా వేయబడినది

మధ్వనవమి

కాకినాడ, ఫిబ్రవరి 8 మధ్వనవమి సందర్భమున వి సుబ్బారావుపంతులుగారి అధ్యక్షతను జరిగిన వేమగుంటు సుబ్బాచార్యులుగారు శ్రీ మధ్వాచార్యుల వారి జీవితాదర్శములను సందేశమును చెల్లడి చేసిరి శ్రీ సుబ్బాచార్యులవారికి సభ్యులు బహుమతులొసంగి గౌరవించిరి

కారుపర్తి కుమార మల్లికార్జున ఏకోగామాచార్యులు, శ్రీ దేవాంగుల గురువులు, వారి అధ్యక్షతను సభ జరిగెను. అనేక ప్రాంతాలనుంచి దేవాంగ మహాజనులు వచ్చి కోటిపల్లిలో జరుగనున్న శివరాత్రి దేవాంగ సంతర్పణ జయప్రదము గావింపకాలెపు సూర్యనారాయణరావుగారు అధ్యక్షుడుగన, కటకం మల్లేశ్వరరావుగారు పాధ్యక్షుడుగ, బల్ల సూర్యరావు, బనవలింగం భాగవతారుగార్లు కార్యదర్శులుగ ఒక సంఘము నెల్కొనిరి

కీ॥ శే॥ పురాణం సుబ్రహ్మణ్య అవధానిగారు

మచిలిపట్నం, ఫిబ్రవరి 14 కీ॥ శే॥ పురాణం వంకటప్పయ్యగారి కుమారుడు శ్రీ సుబ్రహ్మణ్య అవధానిగారు కాలియవ్యాధులవలన యీనెల 10వ దెన్నపురిలో దివంగతులైరి వీరు సంస్కృతి పండితులు ప్రవచనకర్తలు, జర్మనీ భాషలో కూడ పరిజ్ఞానము పొందియున్నారు వీరి మరణమునకు సంతాప సూచకంగా హిందూకాలేజీ హైస్కూలు, దాని శాఖలు మొన్న మూసివేయబడినవి

రేడియో ప్రోగ్రాములు

1949 ఫిబ్రవరి 19, శనివారం

విజయవాడ

357 1-మీటర్లు

ఉ 7-0 గం సుప్రభాతం 7-10 తె వార్తలు 7-20 ఫిలిప్పిన్ద్వయం 7-30 వి అంకయ్య, గాత్రపాట మధ్యలో ఇం వార్తలు. సా 8-30 బొమ్మరిల్లు, వీరెవరోయి, పరిచయం. కవులోయి, వాటిక చిలుకపలుకలు చెప్పుకోచూద్దాం 6-0 ఇం వార్తలు 6-10 స్థానికవార్తలు 6-20 గీతాళి 6-30 గ్రామస్తుల కార్యక్రమం (మదరాసునుండి) 7-30 ఉభయకళలోపరి 7-45 ఎఫ్ సి వసంతకోకిలం 9-0 ఇం వార్తలు 9-15 ఆంధ్రదేశ జాన పదగీతాలు 9-30 గీతాళి 9-40 అనసూయ, సీతా

మదరాసు (2)

7-20 రికార్డులు 7-30 తిరువాడి సుభద్ర, పాట 8-15 టాకీ రికార్డులు 8-30 బాలానందం 1-0 మహిళామండలి అంతంలేనికథ మద్యపాన నిషేధం, స్త్రీల కర్తవ్యం, ప్రసంగం 1-30 ఇ వార్తలు 1-40 రికార్డులు 2-5 తె వార్తలు 4-0 పిల్లలకు ఇంగ్లీషులో 4-30 ఇ వాద్యం 5-30 భవాని గణేశన్ 6-30 గ్రామస్తులకు గ్రామసమస్యలు ఎందుకు నగర వ్యామోహం, చర్చ కవిర్దాసు భజన విశేషాలేవి 7-15 తె వార్తలు 7-30 స్వీయకూత, బోయిన భీమన్న 7-45 వసంతకోకిలం 9-30 మిర్జాసాహిబాన్ 9-40 అనసూయ, సీత 10-0 శిష్టసంగీతం

గుంటూరు కళాశాల పాతవి

గుంటూరు, ఆంధ్ర క్రైస్తవ కళాశాల పాత విద్యార్థుల దినము ఈ మధ్య మాధవపెద్ది కాళిదాసుగారి అధ్యక్షతను జరిగెను. తేనీటిందు అనంతరము కార్యదర్శి మన్నవ నరసింహారావుగారు నివేదిక చదివిరి గోళ్ళమూడి నారాయణగారు మాట్లాడి పరీక్షలలో బాగుగా ఉత్తీర్ణులైన శ్రీమతి యశోదారెడ్డి, రాధాకృష్ణమూర్తి, వేంకటేశ్వర్లుగార్లకు పాత విద్యార్థుల సంఘం పక్షాన రజతపతకములను బహూకరించిరి కొత్త సంవత్సరమునకు అధ్యక్షుడుగ వి సుబ్బారావు ఉపాధ్యక్షులుగ యే లక్ష్మీనారాయణరావు, ప్రభల రామబ్రహ్మం కార్యదర్శులుగ, యం నరసింహారావు, జాన్సి థామస్, డి యస్ రెడ్డిగార్లు ఎన్నికయిరి

రాత్రి పాతవిద్యార్థుల నాట్య సమితి తరఫున "రజకలక్ష్మి" ప్రదర్శింపబడెను. అందు బాగుగా నటించిన కే యస్. పార్వతి, రవీంద్రనాథ్‌గార్లకు రజత పాత్రల నిచ్చిరి.

ఆంధ్ర మహాసభ కార్యవర్గ సమావేశం

నూజివీడు ఫిబ్రవరి 16 ఆంధ్ర మహాసభ కార్యవర్గ సమావేశం యీ నెల 19 సాయంకాలం నూజివీడులో రాజాగారి హైస్కూలులో జరుగును

నేడే గొప్ప ప్రారంభము

మహోజ్వలమైన తమిళ సాంఘిక చిత్రము.

సాగర్ & సెలెక్టు
(మదరాసు)
రోజూ 3 ఆటలు - మ॥ 3-30, సా॥ 6, రా॥ 9-30 గంటలకు

అజిత్ పిక్చర్సువారి తమిళచిత్రము

ఎన్ - కనవార్
(నా భర్త)

అత్యద్భుతమైన కథ-మృదు మధురమగు పాటలు-మనోహరమైన నాట్యములు - హాస్య సంఘటనలతో నిండిన చిత్రము.

ఇది మొదట గుజరాతిలో తీయబడి బొంబాయి రాష్ట్రమంతటను ఉత్సవములను జరిగించుకొనుచున్నది. ఇపుడు దక్షిణ యిండియాలో దండయాత్ర జరుపుటకు తమిళ భాషలో ప్రదర్శింపబడబోవుచున్నది.

నటించినది
ఎస్. బాలచందర్ - ఎస్. నందిని - వి. చెల్లం
యింకా అనేకమంది సుప్రసిద్ధ తారాగణము

డైరెక్షన్ ఎస్. బాలచందు. స్టూడియో రంజిత్.

బుకింగులకు, మాండలిక హక్కులకు
అజిత్ పిక్చర్సు,
C/O సాగర్ టాకీస్, పాంట్ రోడ్, మద్రాసు

జీవితమునకు క్రొత్తకాంతి!

పండిత డి గోపాలాచార్యులవారి
జీవామృతము

ఈ ఆనందసంసారం
ఒక ఆరోగ్యచిత్రం. జీవామృతము బలవర్ధకౌషధం
స్త్రీలూ పురుషులూ సేవింపవచ్చును. ఇది జీవితమునకు క్రొత్త కాంతి
నిచ్చును దేహమునకు చురుకుదనమునిచ్చి దేదీప్యమైన ఆరోగ్యమును ప్రసాదించును
ఆయుర్వేదాశ్రమం ఎమిటెడ్ మద్రాసు 17



దేశక్షేమము కొరకు

మనదేశమందు కావలసినంతమందివైద్యులేరు ఇంతకు పదహారురెట్లమందికావలెను అయినను ప్రతిసంవత్సరము వైద్యకాన్పుము బాధ, దౌర్బల్యము, నొప్పి, తగ్గించకలిగి పుట్టుకకుచాలామందునుంచియే ఆరోగ్యమునుకాపాడుచున్నది పూర్వకాలపమూలికలతోబాటు నూతనరసాయనిక పద్ధతులలో నమ్మేళనమైన ఔషధములుగూడా చేర్చబడుచున్నవి

వైద్యుల అవసరములకుమిక్కిలి అనుకూలమైన ప్రమాణిక ఔషధములను తయారుచేయుటయే అలెంబిక్‌వారి ప్రత్యేకత

వైద్యులు అలెంబిక్ మందులను సిఫార్సుచేయుటకుకారణములు.

- నూతనఔషధములుఎల్లప్పుడుతయారుచేయబడి భారతదేశమంతటికిఅందింపబడుచున్నవి.
- కలుబడినమందులు, ఔషధగుణముల ఉత్కృష్టత స్పష్టముగాతెలుపబడును
- శాస్త్రీయముగా తయారగుటవలన సూత్రప్రమాణములకు భిన్నములేకయుండును

వైద్యులకు, ప్రజలకు అలెంబిక్‌వారు నలుబదిసంవత్సరములకుపైగాసేవజేయుచు, వారియొక్కనమ్మకమును, ఆదరణమునుసంపాదించి ప్రఖ్యాతిగాంచియున్నారు
నేడు అలెంబిక్‌వారి ఔషధములు శుద్ధతకు, శక్తివంతముగాపనిచేయుటకు, నమ్మకమునకు పేరుపొందినవి

DPS AL-626 Telugu

అలెంబిక్ కెమికల్ వర్క్సు కంపెనీ లిమిటెడ్ బరోడా.

సాంకేతిక విద్యాలయములలో భాషా సంఘములు

స్టాన్లీ మెడికల్ కాలేజీ విద్యార్థులకు సీతారామరెడ్డిగారి హితవు

మదరాసు, ఫిబ్రవరి 17 మెడికల్ కాలేజీలాంటి సాంకేతిక విద్యాలయములలో భాషలనుబట్టి సంఘములు వుండకూడదని ఇటువంటి సంఘములు ఆర్టు కళాశాలలో వుండుటలో అర్థమున్నది ఏమైనా ఈ విషయమును విద్యార్థులే పరిశీలించి నిర్ణయించుకోవలెను అని నిన్న సాయంత్రం స్టాన్లీ మెడికల్ కాలేజి తెలుగు సంఘ వార్షికసమావేశములో మాట్లాడుతూ మదరాసు ప్రభుత్వ పరిశ్రమలమంత్రి గౌ॥ శ్రీ హా సీతారామరెడ్డిగారు చెప్పిరి

మహర్షి బులుసు పాంబమూర్తిగారు అధ్యక్షత వహించిరి

కార్యదర్శి శ్రీ వి. ఆంజనేయులు గారు సంఘ కార్యకలాపముల నివేదిక చదివిన అనంతరం విద్యార్థి ప్రసిడెంటు డా॥ రామచంద్రాచార్యులు గారు మాట్లాడుతూ కాలేజీలోని పలు భాషా సంఘములు గురించిన్నీ వాని సంబంధముగురించి మాట్లాడుతూ ఇతర సంఘములు సహకరించిన తాను తెలుగు సంఘమును ఎత్తివేయుమనని చెప్పిరి

అధ్యక్షులు మహర్షి పాంబమూర్తిగారు కొంతసేపు ఇంగ్లీషులోను, కొంతసేపు తెలుగులోను మాట్లాడుతూ సామరస్యముతో పని చేస్తూవుంటే ఇటువంటి భాషా ప్రాతిపదికసంఘములు వుండుట తప్పు ఏమీ లేదనిరి వారి వారి విజ్ఞానమును మాతృభాషల అభివృద్ధికి ఇటువంటి సంఘములు అవసరముకూడా మద్రాసులోభాషాప్రాంతముగ వున్నది వుండబోతుంది అటువంటి అప్పుడు పలు భాషా సంఘములు వుండుట అవి సామరస్యముతో పని చేయుటకు చాల అవసరము అన్నారు.

సంఘ అధ్యక్షుడు డాక్టరు చలపతి నాయుడు, ప్రిన్సిపాల్ డాక్టరు ఎ ఎస్ మన్నాడినాయర్ కూడా మాట్లాడిరి

అతిథులకు, సంఘ సభ్యులకు ప్రసంగములో అల్పాహారము లివ్వబడినవి

సంఘ సభ్యులచే అనార్కలీ, డొంకలో మరాబు ఒమర్ ఖయ్యాం నాటక ప్రదర్శన మివ్వబడినది.

కార్యదర్శి శ్రీ ఎ ఆంజనేయులు గారు అర్పిన దనలు తెలిపిరి

హోమియో వైద్య విచారణ సంఘం

మద్రాసు, ఫిబ్రవరి 15 విశాల ఆంధ్ర రాష్ట్ర హోమియో వైద్య సమ్మేళన కార్యకర్త డాక్టరు ముక్తేని శ్రీరంగాచార్యులు ఈ దిసుక విషంగా వ్రాస్తున్నారు

హోమియో వైద్య పురోభివృద్ధికై సూచనలను సేకరించటానికి కేంద్రప్రభుత్వం నియమించిన పదిమంది సభ్యులుగల కమిటీ ఈ నెల 14 వ తేదీనుంచీ మద్రాసులో విచారణ సాగిస్తున్నది. ఈ కమిటీలో వైద్యశాస్త్రమే తెలియనివారికిన్నీ, తెలిసి ఉన్నారనకొనేవారిలో అల్లోపతీ చేస్తూ హోమియో వైద్యులుగా మారిన వారికిన్నీ మాత్రమే స్థానం కల్పించబడ్డది మద్రాసు రాజధాని మొత్తమునకు (సంస్థానములతో సహా) 25 సభ్యులకే అవకాశం అన్నారు. పాత్రుల విచారణ గూర్చి ఒకమాట మనవి చేస్తాను కోయంబుత్తూరు జిల్లా సంఘం అధ్యక్షుడు టి ఆర్ నారాయణయ్యర్ లాంటి ప్రముఖ హోమియోపాతికు అత్యల్ప కాలమే ఇచ్చారు మరికొందరికి పిలుగాదన్నారు. మన ఆంధ్రరాష్ట్రహోమియో సంఘం టీపార్టీ ఇస్తామని అహ్వానిస్తే మాటలతో గాదు వ్రాతపూర్వకంగా అడగాలి అప్పుడైనా ఆలోచిస్తామన్నారు ఇక వీరు విచారణ జరిపే నాలుగు రోజులలో ఒక రోజు ముందుగానే అధ్యక్షుల వారు వెళ్లిపోతానంటున్నారు వీరి ప్రశ్నల వైఖరి చూస్తే సవతితల్లి ప్రేమలాగా ఉన్నది వీరివల్ల ఉపయోగం లేకపోగా ఆఖరుకు అల్లోపతీ కళాశాలలో హోమియో వైద్యమునకు పోస్టు గ్రేడ్యుయేట్ శిక్షణ ఇప్పించుటకు సూచించి మన సంస్కృతి, సిద్ధాంతాలకు భంగం కలిగించే ధోరణిలో ఉన్నట్లు ప్రశ్నలవల్ల విదిత మౌతోంది ధార్ కమిటీలాంటి తంతు జరుగుతున్నది అందువల్ల వీరిరిపోర్టు మనకు అనుకూలంగా రాకపోతే మనం ఆశ్చర్యపడనవసరంలేదు

తెలిసినాము కాంగ్రెసు సంఘంవారు తయారు చేసిన పండిత నెహ్రూ, రాజాజీ దక్షిణ ఇండియా సంచారముల ఫిల్ములు మదరాసు ప్రభుత్వం వారు నమోదుచేసిరి చెరి యొకటి 1000 అడుగులూ వున్నవి





విజయవాడలో ఫిబ్రవరి 12 న మహాత్ముని అస్థి నిమజ్జన ఎర్పిలోత్సవం శివాలయం డివిజన్ కాంగ్రెసంఘం యాజమాన్యాన జరిగింది అలపాటి రాధాకృష్ణమూర్తి లింగిసేటి నారాయణస్వామిగార్లు అధ్యక్షత వహించారు పై చిత్రం మహాత్ముని చిత్రపట ఊరేగింపు, కిందవచిత్రం, పేదలకు అన్నదానం.



న్యూఢిల్లీలో అఖిలభారత ఒలింపిక్ పందెములను భారత విద్యామంత్రి మౌలానా ఆజాద్ ప్రారంభించెను



పందెములలో నెగ్గిన పాటియాలా గట్టు నాయకుడు జమాదార్ అమర్ సింగ్‌కు సర్దార్ పటేల్ ఒలింపిక్ షీల్డును ప్రదానిస్తున్నారు



15 వ తేదీ సాయంత్రం ప్రధాని రామస్వామిరెడ్డియార్, పరిశ్రమలమంత్రి, ఇతరమంత్రులతో ప్రపంచ బ్యాంకు ప్రతినిధివర్గసభ్యులు రాష్ట్ర ఆర్థికపరిస్థితిని, అవసరాలను చర్చించిరి.

మద్రాస్ అండ్ సదరన్ మరాటా రైల్వే

ఎం అండ్ ఎస్ ఎం రైల్వే మీద 1-4-1949 నుండి 31-3-1950 వరకు ఒక సంవత్సరముపాటు షెడ్డులవద్ద కాలిబాగ్గు కణికలు ఏరుట, బూడిద ఎత్తివేయుట, లోకోయార్డులు శుభ్రపరచుటకును, ట్రాఫిక్ యార్డులోని వాటర్ కాలం పిట్సులోను, ట్రాఫిక్ యార్డులలోను 24 గంటలలో బొగ్గుకణికలు ఏరుటకును, టెండర్లు కోరబడుచున్నవి

¾" అంతకు మించిన సైజుబొగ్గు కణికలు రైల్వేవారికి చెందును ¾" కంటె తక్కువ సైజుబొగ్గు కణికలు కంట్రాక్టరుకు చెందును కంట్రాక్టు కాలపరిమితికి టెండరు చేసిన కొనుగోలుఛరతప్రకారము కంట్రాక్టరు సదరు బొగ్గు కణికలకు ముందుగా సొమ్ము చెల్లించవలెను ఈ సొమ్ము చెల్లించుటకు తోడు, కణికలు ఏరుటకు, లోకోయార్డులు శుభ్రపరచుటకు, బూడిద ఎత్తివేయుటకు, కంట్రాక్టరు తనస్వంతకూలీలను ఏర్పాటు చేసికొనవలెను

షెడ్డు			ఆఫీసర్-ఇన్-చార్జి
రాజమండ్రి	-	తెనాలి	డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్టేషన్ సూపరింటెండెంటు (పవర్) ఎం అండ్ ఎస్ ఎం రైల్వే, బెజవాడ
భీమవరం	-	బిట్రగుంట	
బెజవాడ	-	గూడూరు	
నంద్యాల	-	పాకాల	డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్టేషన్ సూపరింటెండెంటు (పవర్) ఎం అండ్ ఎస్ ఎం రైల్వే, గుంటకల్లు
గుంతకల్లు	-	ధర్మవరం	
తాడేపల్లి లోకో	-	హిందూపూర్	
షెడ్ & మోటర్ గేజిట్రాఫిక్ యార్డు	-	కొట్పాడి	

2 లోగడ అనుభవము అవసరము

3. 5-3-1949 పగలు 12 గం ల వరకు, సెట్టు 1 కి రు 2/-ల వంతున (ఈ సొమ్ము వాపసు చేయబడదు) ఆఫీసర్-ఇన్-చార్జివద్ద నుండి టెండరు, అగ్రిమెంటు ఫారములు పొందవచ్చును

4 టెండర్లు 7-3-1949 పగలు 12 గం లపు మించకుండ దాఖలుచేయవలెను

P A F CORY,
చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు.

మద్రాసు, 11-2-1949

ది ఇండియన్ బ్యాంకు లిమిటెడ్.

మదరాసు.

అనుమతిపొందిన మూలధనము ..	రు	1,00,00,000
చందావేసిన మూలధనము ...	రు.	72,00,000
పిలువబడి చెల్లించబడిన మూలధనము	రు.	53,00,000
రిజర్వుఫండ్ ...	రు.	62,00,000

మా హెడ్ ఆఫీసులోను, మద్రాస్ రాష్ట్రములోని బ్రాంచీలలోను మూడు మొదలు ఆరుమాసాలవరకు రు 10,000/-కు అంతకు పై మొత్తములకు ఈ క్రింది వడ్డీరేట్లకు ఇప్పుడు సేవింగ్ డిపాజిట్లు తీసుకొనబడును

3 మాసాలకు సం॥నకు 2¼% చొప్పున
4,5 మాసాలకు సం॥నకు 2½% చొప్పున
6 మాసాలకు సం॥నకు 2¾% చొప్పున

అట్టి డిపాజిట్లు 1949 సం॥రం సెప్టెంబరు 30 తేది తర్వాత నిలువయుంచబడవు.

(బోర్డువారి అనుమతిని)
యస్. గోపాలయ్యర్.
సెక్రటరీ

Edited, Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, G T Madras

గ్రామకాంగ్రెస్‌సంఘ అధ్యక్షుని హత్య

కమ్యూనిష్టుల కిరాతకచర్య

హైదరాబాద్, ఫిబ్రవరి 17 వరంగల్లుజిల్లా దత్తాపురం గ్రామంమీద కమ్యూనిస్టులు మొన్న దాడిచేసి గ్రామకాంగ్రెస్‌సంఘ అధ్యక్షుని, పట్వారీ, యిద్దరు ఛౌకీదారులను హత్యచేసినారని ఇక్కడకు వార్తలు వచ్చినవి పట్వారీద్వారా స్వాధీనమైన శిస్తువసూలు మొత్తము పూర్తిగా దోచుకోబడెను ఇంతేగాక కమ్యూనిస్టులు కేసరపల్లి, కత్తూరు గ్రామాలమీదకూడ దాడిజరిపి అనేక ఇండ్లను తులకెట్టినారు దీనివలన నష్టమైనఆస్తి దాదాపు 40 వేలని అంచనా వెయ్యబడినది వరంగల్లుజిల్లాలో కమ్యూనిస్టు ఉపద్రవాన్ని ఎదుర్కొనుటకుగాను మిలిటరి ప్రభుత్వం 4 సైనిక దళములను ఏర్పాటుచేసెను వేరొకదళము రైల్వేమార్గమును కాపలా కాయుటకు నియమించబడెను

కమ్యూనిష్టు ఉపద్రవ నిర్మూలన కార్యక్రమం

నల్గురు నాయకుల అరెస్టు

హైదరాబాద్, ఫిబ్రవరి 16 నల్లగొండ, వరంగల్లు జిల్లాలలోకమ్యూనిస్టు ఉపద్రవ నిర్మూలన కార్యక్రమం మరుకగా సాగుచున్నదని వార్తలు వచ్చినవి. గత వారంలో నీరకొండ వద్ద ఉన్న ప్రత్యేక సాయుధ పోలీసులకు, కమ్యూనిస్టులకు సాయుధ సంఘర్షణ జరిగిన దనీ, అందులో పోలీసులు, మురహరిరావు అను కమ్యూనిస్టు నాయకుని పట్టుకొన్నారనీ తెలిసినది ఎల్లమంద అను కమ్యూనిస్టు నాయకుడు వైర్‌లెస్ సెట్టును వదలివేసి పారిపోయినాడట నల్లగొండ జిల్లాసూర్యాపేట తాలూకాలో యిప్పుడు కమ్యూనిస్టు ఉపద్రవం పూర్తిగా నిర్మూలన పైనదని అధికారులు చెప్పుచున్నారు ఇక్కడ శిస్తువసూలు, లెవీసేకరణ, రాజ్యాంగ పరిషత్తు ఎన్నికలకుగాను ఓటర్లు జాబితాలు తయారు చేయుట మొదలైన పనులు నిరాటంకంగా జరుగుచున్నవి జిల్లా గ్రామాలలోకివెళ్లటంతో లాగడ దుర్భటంగానుండెడిది కాని యిప్పుడు ఆ ప్రాంతాలలో శాంతి భద్రతలు సంపూర్ణంగా పునరుద్ధరింపబడినవి. గ్రామస్తులే కమ్యూనిస్టుల ఆచూకీ తెలియజేయుచు అధికారులకు సహాయ పడుచున్నారు గత 15 రోజులలో అరెస్టు చేయబడిన కమ్యూనిస్టులలో ఎ రామచంద్రారెడ్డి, రామకృష్ణారెడ్డి, సత్యారెడ్డి, అప్పిరెడ్డి, అను నల్గురు నాయకులుకూడ కలరు

14 మంది పరాన్నజీవుల అరెస్టు

హైదరాబాద్, ఫిబ్రవరి 16 హైదరాబాద్ నగరంలోను, పరిసరాలలోను ఇటీవల జరిగిన అనేక దౌర్జన్యాలకు కారణభూతులైన 14 మంది పరాన్నజీవులను అత్రాఫ్ బల్దా పోలీసులు అరెస్టుచేసినారని తెలిసినది పోలీసులు దోపిడీచేయబడిన ఆస్తిలో కొంతభాగమును పట్టుకొని వాటి వాస్తవ యజమానులకు అప్పగించుటకూడ చేసిరి పోలీసుచర్య తర్వాత మౌలాలీ శిబిరంలో ఉంచబడిన పరాన్నజీవులను సంస్థానంనుండి పంపివేయబడుచున్నారు ప్రథమంలో ఆ శిబిరంలో 300 మంది పరాన్నజీవులు ఉండెడివారు ఇప్పుడు 100 మంది మాత్రమే ఉన్నారు వీరు తమదేశాలకుగాని, జిల్లాలలో లోగడ తాము నివాస మేర్పరచుకొన్న ప్రదేశాలకుగాని వెళ్ళిపోవలెనని ప్రభుత్వం ఆదేశించినది

తపాలా శాఖ ఉద్యోగులు సమ్మెచేస్తే—

డైరెక్టర్ల సభ నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 తపాలాశాఖ డైరెక్టర్ల సమావేశం రెండురోజుల పాటు జరి నిన్నటితో సమాప్తమైంది ఉద్యోగులు సమ్మె చేసేపక్షాన తపాలా శాఖను యథాప్రకారము నిర్వహించడానికి అవసరించవలసిన విధానాన్ని గురించి చర్చించి, ఒక నిర్ణయానికి వచ్చారు సమ్మెలో పాల్గొనే వారిస్థానే పనిచేయుటకు కావలసిన వారందరికీ తక్షణమే ప్రత్యేకశిక్షణ తరగతులను పెట్టడానికి నిశ్చయించారు

రాత్రిపూట విమాన టపాలను నడుపు పద్ధతిని దేశములోని వివిధ ప్రాంతాలకు వర్తింపజేయడం విషయమైకూడా సభలో చర్చించారు రాత్రిపూట విమాన టపా పద్ధతివల్ల ఉత్తరాలు మరుసటి రోజునే గమ్యస్థానాలకు చేరగలవు.

ప॥గో॥జిల్లా ఉ వి. సహకారసంఘ డైరెక్టర్ల సమావేశం

పశ్చిమగోదావరి జిల్లాలోని ఉత్పత్తి వినియోగదారుల సహకార సంఘాలన్నిటి డైరెక్టర్లు నిన్న నిచ్చట బోళ్ళ వెంకటసుబ్బారావుగారి అధ్యక్షతను సమావేశమై జిల్లాలోని అన్ని సంఘాలు కలిసి ఒక ఫెడరేషన్‌గా ఉండుటకు అనుమతి యివ్వరాలసిందని, ఈ సంఘములలో కొన్నింటిని మార్కెటింగు సొసైటీలుగాను, కొన్నిటిని అర్బన్ బ్యాంకులుగాను కో ఆపరేటివ్ రీ అర్గనైజేషన్ కమిటీవారు మార్చుచున్నారు గాన, అట్లు చేయుటకు అనుమతి యివ్వద్దని ప్రభుత్వమును కోరుచూ, కోఆపరేటివ్ అధికారుల వద్దకు మంత్రిగారి ద్వారా రాయబారం పెట్టుటకు తీర్మానించిరి ఇకనుంచి వ్యవసాయ పరికరములు, జనప విత్తనములు మొదలైనవిగూడా యీ సంఘముల ద్వారా సరఫరాచేయుటకు తీర్మానించిరి తుమ్మలపల్లి వీరభద్రరావు, కలగర నాగభూషణం చౌదరి, వేమూరి శ్రీ పాలకృష్ణమూర్తి గార్లు హాజరైరి

సర్వవర్ణ సహపంక్తిభోజనం

అస్పృశ్యతా నివారణోద్దేశముతో పెండు నరసింహారావు వరదా బ్రహ్మానందం అను స్థానిక యువకులు హరిజన వాడలో అన్ని వర్ణములవారికి సహపంక్తిందు ఏర్పాటుచేసిరి హరిజన పెద్ద తాడేపల్లి రామస్వామి నడ్డన చేసెను ఆలపాటి శ్రీరామమూర్తి, దామోజీపురపు శేషగిరిరావు, మామిడి వెంకటేశ్వరరావు, దూడగడప రామకృష్ణారావు ప్రభృతులు విందుకు హాజరైరి అనంతరం ఉప్పు నారాయణమూర్తిగారి అధ్యక్షతను జరిగిన సభలో పలువురు మహాత్ముని ఆశయములనుగురించి ఉపన్యసించిరి మనుష్యుల పేర్ల చివర మతచిహ్నమైన శబ్దములు చేర్చరాదని చట్టరీత్యా ప్రభుత్వం విధించాలని తీర్మానించిరి

స్థానిక సతీహిత సమితి వార్షికోత్సవం కవితిలక పురవర్తి కమలాదేవిగారి అధ్యక్షతను జరిగెను పట్టం రూపావతమ్మగారు పతాకోత్సవం జరిపిరి కార్యదర్శిని దామోజీపురపు లక్ష్మీనరసమ్మగారు నివేదిక జదివిరి అధ్యక్షురాలు సమితియొక్క ఆశయములను గురించి ప్రసంగించిరి

బళ్ళారి భవన నిర్మాణ సహకార సంఘ రజతోత్సవం

బళ్ళారి, ఫిబ్రవరి 15 స్థానిక భవన నిర్మాణ సహకార సంఘ రజతోత్సవము ఫిబ్రవరి 3-న శ్రీ భోగరాజు వెంకటరత్నంగారి అధ్యక్షతను జరిగెను. వారు తమ ఉపన్యాసములో సహకారోద్యమము అను పూర్వికంగా వివరించి, మానవ కళ్యాణమునకు సహకారోద్యమమే సాధనోపాయమని వక్కాణించిరి దేశములో ఇళ్ళకొరతను తీర్చుటలో సహకార సంఘములు వహించగల పాత్రకూడ వివరించిరి కె శంకరయ్యగారి సందులతో ఉత్సవము ముగిసెను.

విద్యార్థి ఆత్మహత్య

కర్నూలు, ఫిబ్రవరి 17 స్థానిక కోట్సు పెమోరియల్ ఉన్నత పాఠశాలలో స్కూలుఫైనలు చదువుకున్న ఎన్ జోస్ రాజు అను విద్యార్థి నిన్న ద్రోణాచలం గైలుకిందపడి ఆత్మహత్య చేసుకొనెను ఇతడు ఆ పాఠశాలలోనే బాల్గన్ ఫోరం చదువుకున్న ఒక అమ్మాయిని ప్రేమించినాడనీ, ఆమె యితనిప్రేమను తిరస్కరించినదనీ, అందుచే యితడు ఆత్మహత్య చేసుకొనెననీ అతని దుస్తులలో ఉన్న కాగితములవల్ల తెలియుచున్నది శవపంచాయతీ అనంతరం విద్యార్థిశవము యిక్కడ అతని తల్లిదండ్రులు లేకపోవుటచే, పాఠశాల ప్రిన్సిపాలుకు అందజేయబడెను

మదరాసు ధరలు

మదరాసు, ఫిబ్రవరి 17

వేరుసెనగ (531 పౌ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు) మెషీన్ (సీల్సుటాక్సుతో సహా) బజారు (కొత్తది)	రు 151-8 0 152-0-0
వేరుసెనగనూనె ఎక్సు సెల్లర్ (టాల్‌కోలో) (సీల్సుటాక్సుతోసహా)	రు 323-8-0, 324
ఆముదం బజారుడెలివరీ ఎక్సు సెల్లర్ పర్ ఇంగ్లీషుకాండి 500 పౌనులు	రు 340-0-0
కొబ్బరినూనె (89 పౌనుల డబ్బా)	రు 32-8 9
బంగారు - వెండి పేటి ముఖ్యాంశం 1 గంటకు సవరను 1-కి ఎప్పుడు బొమ్మ సీల్సుటాక్సుతో సహా	రు 76-8-0 పెట్టె
బంగారు తులం	119-8-0
మూసబంగారు	117-12-0
సీసువెండి తులం	100-కి (రెడీ)
183-0-0 వెండి తులం 1 కి	1-14-6

న్యూయార్కు దూది

న్యూయార్కు, ఫిబ్రవరి 13

మార్చి	32 27/	2 30	మే 32 13/32 17
జూలై	31 12/31 17	అక్టోబర్	28 21/
28 21	డిశంబరు	28 00/నా	మార్చి
27 87/నా	మే 27 60/27 60	జూలై	
27 00/నా			

మిడ్లింగ్	హాజరు	33 48
మార్చి	(గరిష్ఠధర)	32 49
	(కనిష్ఠధర)	32 24

మార్చి వాయిదా ధరలు

నేటి ప్రారంభం	వెల	32 28
నిన్న		32 30
ముగింపు	వెల	32.27
నిన్న		32 38

మార్కెట్ల తిరిగి వేలము నోటీసు

విశాఖపట్టణము జిల్లా బోర్డు ఆఫీసు, విశాఖపట్టణము

విశాఖపట్టణము, జిల్లా బోర్డువారి యీ దిగువ నుదహరించిన సంతలలో 1949-50 సంవత్సరముకు హాటీలు వసూలు చేసుకొనే హక్కును ఆయా మార్కెట్టులకు యెదురుగా కనపరచిన తేదీలు వగైరాల ప్రకారము 1948-వ సం॥ డిశంబరునెల విశాఖపట్టణము జిల్లా గజెటులో ప్రచురించబడిన మరతులు ప్రకారము తిరిగి వేలము వేయబడును సాల్వెన్సీ సర్టిఫికేట్లు దాఖలు చేయలేనియెడల వారిమీంచనుకై 1948-49 సంవత్సరముతాలూకు సత్తా సొమ్ములో (ధరావత్తు సొమ్ముగాక) ¼ వంతు పైకము డిపాజిటుచేసి వేలము తేదీ లగాయతు 7 రోజులలోగా సాల్వెన్సీ సర్టిఫికేటు ఆయా లైసెన్సు యిన్‌స్పెక్టరుగారు దాఖలు చేయుటకు పూచీకత్తు వ్రాసి యిచ్చినవారి పాట పాడనివ్వబడును

మార్కెటు పేరు	పాట స్థలము	తేదీ	గంట
1 మండాడి, 2 బత్తిలి, 3 కొత్తూరు మహాసింగి, 4 బగ్గ ఖుర్రిపాడు, 5 కొరసవాడ	హిరమండలములో	24-2-49	పగలు
	ట్రావిలర్సు బంగాళాలో	లేదని	1 గంటకు
6 కొత్తపల్లి, 7 గోపాలపురం, 8 లక్ష్మీపురం, 9 చాపర	టెక్కలిలో	24-2-49	పగలు
	ట్రావిలర్సు బంగాళాలో	లేదని	1 గంటకు
10 కూటిపూరు	ఇచ్ఛాపురములో	23-2 49	పగలు
	ట్రావిలర్సు బంగాళాలో	లేదని	1 గంటకు
11 కోమటిపల్లి	బొబ్బిలిలో	23-2-49	పగలు
	ట్రావిలర్సు బంగాళాలో	లేదని	1 గంటకు
12 పాలకొండ మార్కెటు, 13 పాలకొండ మార్కెటు గోడౌన్లు	పాలకొండలో	23-2-49	పగలు
	ట్రావిలర్సు బంగాళాలో	లేదని	1 గంటకు

పి యస్ వాసుదేవను,
విశాఖపట్టణము జిల్లా బోర్డు స్పెషల్ ఆఫీసరుగారి తరుపున

12-2-1949

మీ అదృష్టములో ఏమి వ్రాయబడినది?

మీకు ఒక సంవత్సరములో జరుగబోవు శుభాశుభమును తెలియ కోరినచో నేడే ఒక కార్డులో మీవిలాసమును, ఒక పుష్పము పేరు వ్రాసి పంపండి మేము జ్యోతిశ్శాస్త్రరీత్యా మీకు గలుగు లాభనష్టములను, ఏ వ్యాపారముచేసిన లాభం పొందవచ్చు, యేవిధముగా సంపదగలుగును, ఉద్యోగము ఎప్పుడుదొరకును, మీ నాకరిల అభివృద్ధి, దాంపత్యసౌఖ్యము, ఆరోగ్యము, వ్యాధి, దూరప్రయాణములు, కోర్టువ్యాజ్యములు, లేక పరీక్షలయందు విజయము, వివాహము, భూమి, లేక ఆస్థివలనగలుగు సౌఖ్యమును, కొత్తస్నేహము మీ కార్డు చేరినవెంటనే మాసవారి ఫలితము సంవత్సరఫలితము రు 1-4-0 కు V P. ద్వారా పంపగలము పోస్టేజి ఖర్చులు వేరు. దురదృష్టమును అదృష్టవంతముగ మార్చుకొనుటకు సలహాలు వ్రాసి పంపగలము ఇందుమూలముగ రాబోవు కష్టములనుండి తప్పించుకొనవచ్చును ఒకమారు పరీక్షించినచో తెలియును మా జాతక ఫలములను తప్పని నిరూపించిన మీరు పంపిన రూపాయలు వాపసు చేయబడును.

Pt DEV DUTT SHASTRI RAJ JYOTHSHI (A B M)
KARTARPUR (E P)